ప్రజాశక్తి
గురువారం 5 అక్టోబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ఆశనిరాశల మధ్య మిర్చి సాగు

నీటి ఎద్దడితో భవిష్యత్తుపై బెంగ - జలాశయాల్లో పెరగని నిల్వలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగు చేసిన మిర్చి పైరు ఇచ్చే దిగుబడులపై రైతుల్లో ఆశనిరాశలు వ్యక్తం అవుతున్నాయి.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో 2 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు అవుతుందని అంచనా ఉండగా ఈ ఏడాది ఇప్పటి వరకు లక్ష ఎకరాల్లోనే సాగుచేశారు. సాగర్ జలాశయంలో నీరు లేకపోవడం వల్ల పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఈఏడాది మిర్చిసాగు కూడా ఇంతవరకు ఊపందుకోలేదు. మిర్చికి తప్పని సరిగా రెండు మూడు తడులకు నీటి అవసరం ఉంది. సాగర్ నుంచి నీరురాకపోతే మిర్చి దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. దీంతో రైతులు మిర్చి సాగుకు ధైర్యంగా ముందుకు వెళ్లలేకపోయారు. సెప్టెంబరులో భారీ వర్షాలు కురవడం వల్ల రైతులు మిర్చి సాగుకు మొగ్గు చూపారు. అయితే ఆదిలోనే పల్నాడు జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో బొబ్బర తెగులు కనిపిస్తోందని రైతులు చెబుతున్నారు.

ప్రత్తిపాడు, మేడికొండూరు, సత్తెనపల్లి, నర్సరావుపేట, రొంపిచర్ల, చిలకలూరిపేట, యడ్లపాడు తదితర ప్రాంతాల్లో ఆదిలో భారీ వర్షాలు కురవడం వల్ల మిర్చి సాగు చేసిన ప్రాంతాల్లో పైరు ఎదుగుదల దశలో ఉంది. కొన్నిచోట్ల పూత దశలో ఉంది. సెప్టెంబరులో కురిసిన వర్షాలకు కొంత ప్రాంతాలో అప్పటికే ఎదుగుదల దశలో ఉన్న పైరుకు మేలు చేయగా ఇప్పటి వరకు పంటలు వేయని వారికి కూడా ఈ వర్షాలు బాగా ఉపయోగపడ్డాయి. అయితే నవంబరు తరువాత మిర్చి కాయలు ఏర్పడే నాటికి నెలకు ఒక తడి చొప్పున డిసెంబరు, జనవరినెలల్లో నీటి అవసరం ఉంటుంది. అప్పటికీ జలాశయాలు నిండుతాయన్న ఆశతో రైతులు ఆశతో మిర్చి సాగు చేశారు. కానీ ప్రస్తుతం వర్షాలపైనే ఆధారపడి సాగవుతోంది. అక్టోబరు చివర నుంచి నవంబరు చివర వరకు తుపాన్లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉండటం వల్ల నీటి ఎద్దడి పెద్దగా ఉండదని అధికారులు అంచనా వేస్తున్నారు. డిసెంబరు నుంచి మార్చి వరకు మిర్చికి నీటి అవసరం ఉంది.

పెట్టుబడి ఎక్కువ అయినా ▶ 2లో

తల్లి ఒడికి చేరిన శిశువు

అపహరణ కేసును ఛేదించిన పోలీసులు

వార్త మెయిన్‌లో

జిజిహెచ్‌లో భద్రతను పటిష్టం చేస్తాం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో భద్రతను బలోపేతం చేస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. శిశువుల అపహరణ కేసులను నియంత్రించేందుకు ప్రసూతి వార్డులో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఈ వార్డులో రోగులను బయటకు లోపలకు వెళ్లేందుకు ఒక ద్వారాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇతరులకు లోపలకు అనుమతించబోమని చెప్పారు. గర్భిణీ, బాలింతలకు సంబంధించిన సహాయకులకు గుర్తింపు కార్డు ఇస్తామని, అవి ఉన్నవారినే లోపలకు అనుమతిస్తామని చెప్పారు. ప్రసూతి వార్డులో స్టాఫ్ నర్సును నియమించి బిడ్డను బయటకు తీసుకెళ్లే వారి పేరును రిజిస్టర్ చేస్తామని వివరించారు. పర్యవేక్షకునిగా వైద్యుడు ఉంటారని, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ఉదయం 9 గంటలకు చేరుకొని వెంటనే డిశ్చార్జ్ చేసేలా వేగవంతం చేస్తామని చెప్పారు. వార్డు వద్ద పోలీసులను కొత్తపేట పోలీసుల సహకారంతో నియమిస్తామన్నారు.

భార్యను హత్య చేసి తానూ ఆత్మహత్య

2 లో

కానిస్టేబుల్ ఆత్మహత్య

నీరు పోసి పాదయాత్ర బృందానికి స్వాగతం పలుకుతున్న మహిళలు, సమస్యలను చెబుతున్న మహిళ

హారతులు.. వినతులు..

- రెండోరోజు ఉత్సాహంగా సిపిఎం పాదయాత్ర
- ఎక్కడికక్కడ ఘన స్వాగతం పలికిన జనం
- వేధిస్తున్న సమస్యలపై అర్జీలిచ్చి ఆవేదన

ఎర్ర జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - తాడేపల్లి

సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాచైతన్య పాదయాత్ర తాడేపల్లిలో రెండోరోజైన బుధవారం ఉత్సాహంగా సాగింది. పాదయాత్ర బృందానికి వివిధ సెంటర్లలో ప్రజలు హారతులు పడుతూ... పూలు జల్లుతూ స్వాగతం పలికారు. వివిధ సమస్యలపై అర్జీలను పాదయాత్ర బృందానికి అందజేశారు. ముందుగా ఉదయం ప్రకాష్‌నగర్ సెంటర్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్ర ప్రారంభించారు. అక్కడ నుంచి తెల్లక్వారీ మీదుగా ఎమ్మెల రామయ్య కాలనీ పాదయాత్ర చేరుకుంది. రోడ్లు, డ్రెయినేజీ సమస్య తీవ్రంగా ఉందని నాయకుల దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. అక్రమ కేసులు, అరెస్టులు, ప్రభుత్వ దమనకాండను అధిగమించి ▶ 2లో

అశ్రునివాళి

మంచికి మారుపేరు, సహనశీలి, మానవత్వం, పరిపూర్ణ వ్యక్తిత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపులతో, అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొంది, మాకు ఆదర్శంగా నిలిచిన మీరు మా నుండి దూరమైననూ, మీ మధుర స్మృతులు ప్రతిక్షణం మా మదిలో మెదులుతూనే ఉంటాయి...

మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తూ..
మీ దివ్య ఆశీస్సులతో మరియు మీ తీపి జ్ఞాపకాలతో...

కీ॥శే॥ కాట్రగడ్డ లక్ష్మీ నరసింహారావు గారు
జననం : 06-11-1926 మరణం : 25-09-2023

కుమారులు
కాట్రగడ్డ దేవీప్రసాద్
కాట్రగడ్డ కృష్ణప్రసాద్
కాట్రగడ్డ రాజేంద్రప్రసాద్
కాట్రగడ్డ బాలకృష్ణ

కుమార్తెలు
రామినేని రామసీత
బండ్ల స్వర్ణలత
జంపాల రత్నదుర్గ
మిరియాల శారదాదేవి
నెల్లూరి విజయభారతి

కోడళ్ళు, అల్లుళ్లు మరియు మనుమలు - మనుమరాండ్రు

పెద్దకర్మ మరియు సంస్మరణ సభ
ది. 05-10-2023 గురువారము దుగ్గిరాల మం॥, చిలువూరు గ్రామములోని స్వగృహము నందు జరుగును

కానిస్టేబుల్ ఆత్మహత్య

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు కొత్తపేట పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తించే కానిస్టేబుల్ మున్నంగి కిషోర్ (40) బుధవారం తన సొంతూరైన ఫిరంగిపురం మండల కేంద్రంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. కిషోర్ స్వగ్రామమైన ఫిరంగిపురంలోని వసంత నగర్‌లో నివాసం ఉండే కిషోర్ ఉదయం ఇంటి పైన వ్యాయామం కోసం వెళ్లి తిరిగి రాలేదు. ఇద్దరు పిల్లలను పాఠశాలకు తీసుకెళ్లాలని భార్య ఇంటిపైకి వెళ్లి చెప్పగా, కిషోర్ తన భార్యను వారించి నీవే తీసుకువెళ్లమని చెప్పి క్రిందికి పంపినట్లు తెలిసింది. కాసేపటికి తాగునీరు కావాలని పెద్దగా కేకలు వేయడంతో భార్య వెళ్లి చూడగా కిషోర్ అపస్మారక స్థితిలోకి వెళ్తుండడం గమనించారు. వెంటనే బంధువుల సహాయంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆయన అప్పటికే మతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగడం వల్ల మృతి చెందినట్టు పోలీసులు భావిస్తున్నారు. అనారోగ్య సమస్యలతో ఆత్మహత్యకు పాల్పడినట్టు ఫిరంగిపురం పోలీసులు చెబుతున్నారు.

భార్యను హత్య చేసి తానూ ఆత్మహత్య

ప్రజాశక్తి - మంగళగిరి

భార్యను హత్య చేసి భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళగిరి పట్టణంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా వేటపాలేనికి చెందిన ఎస్.ఆనందబాబుకు, గుంటూరు జిల్లా పెదకాకానికి చెందిన అర్చనతో 13 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు కమార్తెలున్నారు. ఈ కటుంబం కొన్నేళ్లుగా మంగళగిరిలో నివాసం ఉంటున్నారు. ఆనంద బాబు కార్పెంటర్‌గా పని చేస్తుండగా, అర్చన ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తున్నారు. స్థానిక శ్రీనివాస్ మహల్ పడమర వైపు భాగంలోని ఓ ఇంట్లో అద్దెకుంటున్నారు. బుధవారం రాత్రి వివాదం వచ్చి అచ్చనను ఆనందబాబు హత్య చేశాడు. అనంతరం తానూ ఉరేసుఉన్నారు. మృతదేహాలను పోలీసులు పోసుర్టమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

బదిలీ అయిన సిఐకు సత్కారం

ప్రజాశక్తి - మంగళగిరి : ప్రతి ఉద్యోగికీ బదిలీ తప్పదని, అయితే వారు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి పోతాయని పట్టణ సిఐ మల్లికార్జునరావు అన్నారు. మంగళగిరి సిఐగా పనిచేసి ఇటీవల నెల్లూరు జిల్లాకు బదిలీ అయిన సిఐ బి.అంకమ్మరావు వీడ్కోలు సభ బుధవారం రాత్రి స్థానిక ఈద్గా పంక్షన్ హాలులో జరిగింది. పట్టణ సిఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో అంకమ్మరావు సమర్ధవంతంగా విధులు నిర్వహించారని చెప్పారు. ఈ సందర్భంగా అంకమ్మరావును పోలీసులు ఘనంగా సత్కరించారు. సిఐ బ్రహ్మయ్య, ఎస్సైలు మహేంద్ర, క్రాంతికిరణ్, వెంకటాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆశనిరాశల మధ్య మిర్చి సాగు

(మొదటి పేజీ తరువాయి)

మార్కెట్‌లో మిర్చి ధర క్వింటాళ్ కనిష్టంగా రూ.15 వేలు, గరిష్టంగా రూ.20 వేలకు తగ్గకుండా లభిస్తుందన్న ఆశతో ఆలస్యంగానైనా సాగుకు మొగ్గుచూపారు. ప్రస్తుతం ఆల్మటి, నారాయణపూర్, జూరాల నుంచి శ్రీశైలానికి ఆశించిన స్థాయిలో నీటిప్రవాహం రావడం లేదు. ఎగువ నుంచి గరిష్టంగా 7 వేల క్యూసెక్కులు వస్తోంది. శ్రీశైలం జలాశయంలో గరిష్ట నీటి నిల్వ 215.80 టీఎంసీలు కాగా బుధవారం సాయంత్రం 94.91 టీఎంసీల నిల్వ ఉంది. గతేడాది ఇదేరోజుకు 215.81 టీఎంసీల నీరు నిల్వ ఉంది. సాగర్ జలాశయంలో గరిష్ట నీటి నిల్వ 312.04 టీఎంసీల సామర్థ్యం ఉండగా ప్రస్తుతం 158.74 టీఎంసీల నిల్వ ఉంది. గతేడాది ఇదే రోజుకు 311.15 టీఎంసీల నిల్వ ఉంది. సాగర్ జలాశయంలో గరిష్టంగా 250 టీఎంసీల నీటి నిల్వ దాటి ఉంటేనే కాల్వలకు కొంత మేరకు నీరు విడుదల చేసే అవకాశం ఉందని లేదంటే 200 టీఎంసీల కంటే తక్కువ ఉంటే పైర్లకు నీటి విడుదల ఉండబోదని అధికార వర్గాలు తెలిపాయి. కృష్ణా పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురిసి ఎగువనున్న జలాశయాలు నిండితేనే సాగర్‌కు నీరు వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

హారతులు.. వినతులు..

వినతిపత్రాలు ఇస్తున్న ప్రజలు

పూలతో ఘన స్వాగతం

హారతి పడుతున్న మహిళ

(మొదటి పేజీ తరువాయి)

నిర్మితమైన ఈ కాలనీలో ఇంతవరకు ఈ కాలనీలో ఇళ్లపట్టాలు ఇవ్వలేదని అర్జీ అందజేశారు.

అక్కడ నుంచి నులకపేట మీదుగా సాయిబాబా గుడి వద్ద పాత తాడేపల్లి పట్టణంలోకి పాదయాత్ర బృందానికి పెద్దఎత్తున స్వాగతం పలికారు. ముస్లిం మైనార్టీలతో పాటు దళితులు అక్కడకు చేరుకుని పాదయాత్ర బృందంపై పూలు జల్లుతూ పట్టణంలోని ఆహ్వానించారు. ముగ్గురోడ్డ సెంటర్ మీదుగా రన్నింగ్ రూమ్ సెంటర్ పాదయాత్ర చేరుకుంది. అక్కడ మహిళలు బొట్టు పెట్టి హారతులు ఇచ్చి పాదయాత్రకు ఘనస్వాగతం పలికారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద పాదయాత్ర బృందం ముందు బిందెలతో నీరు పోసి స్వాగతించారు. అక్కడ ఉన్న ఏకలవ్య, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి పాదయాత్ర ముందుకు సాగింది. ప్రజల కోసం జెండాలు ఎత్తి ప్రజల కోసం ప్రాణాలిచ్చిన మేకా అమరారెడ్డి, బండారు ముత్యాలు, వెన్నపూస మాలకొండారెడ్డి విగ్రహాలకు అమరారెడ్డి చౌక్ స్థూపం వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, ఎం.రవి, వై.నేతాజీ పూలమాలలు వేశారు. వెంకయ్య కొట్టు, పోతురాజుస్వామి గుడి సెంటర్లలో పూలు జల్లి స్వాగతం పలికారు.

అనంతరం గత 50 ఏళ్లుగా నివాసం ఉంటున్న రైల్వే స్థలాలకు పట్టాలు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. కనీసం ఇంటి పైకప్పులు పాడైపోయినా అధికారులు కట్టుకోనివ్వడంలేదని వాపోయారు. ఈ స్థలాలను ప్రభుత్వం కొనుగోలు చేసి రెవెన్యూ స్థలాలుగా మార్చి తాము ఉన్నచోటనే తమకు పట్టాలు ఇవ్వాలని అర్జీ అందజేశారు. అక్కడ నుంచి సిపిఎం పాదయాత్ర నెహ్రూబొమ్మ సెంటర్ మీదుగా బోసుబొమ్మ సెంటర్‌కు చేరుకుంది. బోసుబొమ్మ సెంటర్‌లో స్థానికులు పూల వర్షం కురిపించి స్వాగతం పలికారు. అక్కడ ఉన్న నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బోసుబొమ్మ సెంటర్ నుంచి కొండచుట్టూ ఉన్న కొండ ప్రాంతాల్లో నివశిస్తున్న ప్రజల ఇళ్లకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని కోటి రామ్మూర్తి ఆధ్వర్యంలో ప్రజల వినతిపత్రాన్ని అందజేశారు. గత 20 ఏళ్ల నుంచి కొండ ప్రాంతంలో రిజిస్ట్రేషన్లు నిలిపివేవడంతో ఈ ప్రాంతంలో అమక్మకాలు కొనుగోళ్లు నిలిచిపోయాయి.

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి

ప్రజానాట్య మండలి కళాకారుల గేయాలాపన

ఫలితంగా తమ స్థిరాస్తులు వివిధ శుభకార్యాలకు ఇంటి అవసరాలు తీర్చుకునేందుకు అమ్ముకోవాలంటే సాధ్యం కావడంలేదని ప్రజలు సిపిఎం పాదయాత్ర దృష్టికి తీసుకొచ్చారు.

ఉండవల్లి సెంటర్ మీదుగా పాదయాత్ర సీతానగరంలోకి ప్రవేశించింది. పాదయాత్ర బృందం ప్రభుత్వాసుపత్రిని సందర్శించింది. ఆసుపత్రిలో అవుట్ పేషెంట్ రోగులున్నా వైద్యులు లేరని పాదయాత్ర బృందానికి తెలిపారు. ప్రభుత్వం ఇటీవల ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడంతో డాక్టర్లు అటు తరలివెళ్లినట్లు రోగులు సిపిఎం నాయకులకు తెలిపారు. తాడేపల్లి ఆసుపత్రికి ప్రతిరోజూ సుమారు 150 నుంచి 170 మంది ఒపి ఉంటుంది.

ఈ సందర్భంగా పాదయాత్ర బృందం నాయకులు, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష శిబిరాలకు వేరే డాక్టర్ల బృందాన్ని కేటాయించాలన్నారు. తాడేపల్లి ప్రభుత్వాసుపత్రిలో ప్రతిరోజూ డాక్టర్లు ఉండే విధంగా చర్యలు తీసుకుని ఓపీ సక్రమంగా జరిగే విధంగా చూసి రోగులకు అసౌకర్యం కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర బృందం సాయంత్రం మహానాడు, సుందరయ్య నగర్ ప్రాంతాల్లో పర్యటించింది.

ముఖ్యంగా మహానాడులో కృష్ణానదికి రిటైనింగ్ వాల్ నిర్మించాలని అర్జీ అందజేశారు. కృష్ణానదికి వరదలు వస్తే తాము ఇళ్లల్లోంచి బయటకు వెళ్లాల్సి వస్తుందని స్థానికులు వాపోయారు. కృష్ణానదికి విజయవాడ వైపు నిర్మించినట్లు రిటైనింగ్ వాల్ నిర్మిస్తే తమ ఇళ్లల్లో తాము సురక్షితంగా ఉండగలుగుతామని చెప్పారు. ఇళ్లపట్టాలు, రోడ్లు, డ్రెయినేజీ సమస్య పట్టిపీడిస్తుందని వినతిపత్రాలు అందజేశారు. డ్రెయినేజీ అస్తవ్యస్తంగా మారడంతో ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి నెలకొందని స్థానికులు తెలిపారు. దుర్వాసనతో ఆహారం కూడా తినలేకపోతున్నామని వాపోయారు. ఇళ్ల ముందు పెద్దఎత్తున మురుగు నిలబడి విష కీటకాలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఆ మూడు పార్టీలు సమాధానం చెప్పాలి

పాదయాత్రలో భాగంగా పలుచోట్ల జిల్లా కార్యదర్శి పాశం రామారావు, నాయకులు ఎం.సూర్యారావు, ఎం.రవి, వై.నేతాజీ, బి.వెంకటేశ్వర్లు, వి.దుర్గారావు మాట్లాడారు. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని పోటీలు పడి రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, ప్రశ్నిస్తానన్న జనసేన ఎందుకు మద్దతు ఇస్తున్నాయో తెలపాలని డిమాండ్ చేశారు. విభజన హామీల చట్టంలోని ఏ ఒక హామీని అమలు చేయకుండా రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపితో దోస్తీ ఎందుకని ప్రశ్నించారు. విశాఖ రైల్వేజోన్, కడప ఉక్కు తదితర హామీలన్నీ తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులకు భయపడి అధికారం వస్తుందోమోనని ఆశపడి బిజెపి వెంట వెళ్తే ఆ పార్టీల మనుగడమే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా బిజెపితో విడగొట్టుకుని బయటకు రావాలన్నారు. చంద్రబాబు అరెస్టు తరువాతైనా టిడిపి కళ్లు తెరవాలని హితవు పలికారు. మంగళగిరి నియోజకవర్గంలో ఇళ్లపట్టాల సమస్య తీవ్రంగా ఉందని, తాడేపల్లి పాదయాత్రలో ఇదే సమస్యను ఎక్కువ చోట్ల తమ దృష్టికి తీసుకొచ్చారని, దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. ఎక్కడుంటున్న వారికి అక్కడే పట్టాలు ఇవ్వాలని, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వ వైపు నుంచి ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్-ఎస్ చెంగయ్య, నాయకులు వి.వెంకటేశ్వరరావు, ఎం.భాగ్యరాజు, ఎస్ఎఫ్ఐ బాలాజీ, డి.శ్రీనివాసకుమారి, కె.కరుణాకరరావు, ఎ.శౌరిబర్తులం, డివి భాస్కరరెడ్డి, వై.బర్నబస్, బి.గోపాల్‌రెడ్డి, కె.రామకృష్ణ, ఎస్‌కె సుభాని, దేవెళ్ల శంకర్, నాగలక్ష్మి, ఎస్.ముత్యాలరావు, కె.బాబూ రావు, జి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీరామ్, పి.లక్ష్మణరావు, వి.సామ్యేలు, కె.మేరి, కె.ఉషారాణి, బి.రామారావు, లీలమ్మ, ఫిరోజ్‌ఖాన్, అయుబ్‌సెట్, ఎస్‌కె పీరూసాహెబ్ పాల్గొన్నారు.

ప్రతి పథకంలోనూ అవినీతి

- రికార్డులను మాయం చేసేందుకు సిఎం కుట్ర
- టిడిపి ముఖ్యనాయకుల్ని జైలకు పంపి గెలవాలని వైసిపి పన్నాగం
- మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలవనీయకుండా చేసేందుకు సిఎం జగన్ రాజకీయంగా కుయుక్తులు పన్నుతున్నారని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆరోపించారు. గుంటూరులోని తన కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. టిడిపి ముఖ్య నాయకులందర్నీ ఏదో రూపంలో జైలుకు పంపితే తాను ఒక్కడినే ఎన్నికలు చేసుకోవచ్చునని జగన్ ఎత్తుగడ వేస్తున్నారని, వాటిని ప్రజలు తిప్పికొడతారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపిని చిత్తుగా ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలోనూ అవినీతి ఉందని, టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత సిఎం జగన్‌తోపాటు పలువురు మంత్రులు, ఇతర నాయకులందరనీ జైలుకు పంపుతామని అన్నారు.

రాజమండ్రి జైలులో చంద్రబాబు ఉన్న ప్రదేశంలోనే జగన్‌ను కూడా ఉంచుతామని, ఇప్పుడు వైసిపికి కొమ్ముకాస్తున్న అధికారులూ జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. టిడిపి వస్తే జైలుకు పోతామని తెలిసి ప్రభుత్వంలో ఉన్న రికార్డులు, సాఫ్టువేర్‌ను నాశనం చేసేందుకు కూడా సిఎం జగన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సలహాదారుల పేరుతో సొంతపార్టీ వారికి, సర్వేల పేరుతో పికె టీమ్‌కు రూ.వందల కోట్ల ప్రభుత్వ సొమ్మును దోచిపెడుతున్నారని విమర్శించారు. టిడిపి మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిని నియంత్రించేందుకు ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరులు అక్రమ కేసులు పెట్టిస్తున్నారని, దీనిపై పల్నాడు ఎస్పీ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

సిఎస్‌ను కలిసిన సెంట్రల్ జిఎస్‌టి కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

సెంట్రల్ జిఎస్‌టి గుంటూరు కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సాదు నరసింహారెడ్డి బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని కలిశారు. కేంద్ర, రాష్ట్ర జీఎస్టీ అధికారులు సంయుక్తంగా పనిచేయాలని, రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ అభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కోరారు. ఆర్థిక నేరాలకు సంబంధించి ప్రత్యేకమైన కోర్టు కేవలం విశాఖపట్నంలోనే ఉందని, మరొక రెండు కోర్టులను విజయవాడ, తిరుపతిలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని కమిషనర్ చేసిన సూచనలను జవహర్‌రెడ్డి అంగీకరించి చర్యలు తీసుకోవాలని లా సెక్రటరీని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన పన్నుల ఎగవేతకు పాల్పడే వారిని ఉపేక్షించవద్దని ఆయన సూచించారు.

రికవరీ చేసిన148 ఫోన్లు అందజేత

ప్రజాశక్తి-గుంటూరు సిటీ

జిల్లాలో ఇటీవల కాలంలో పోగొట్టుకున్న సుమారు రూ.30,50,000 విలువ గల వివిధ బ్రాండెడ్ కం పెనీ లకు చెందిన 148 మొబైల్ ఫోన్ లను రోజుల వ్యవధి లోనే రికవరీ చేసి బాధితులకు గుంటూరు జిల్లా, అడిషనల్ ఎస్పీ సుప్రజ బుధవారం అందించారు. పోగొట్టుకున్న ఫోన్ ల సమాచారని కంప్లైంట్స్ రూపంలో రిజిస్ట్రేషన్ చేసేందుకై జిల్లాలో ఇటీవల 8688831574 వాట్సప్ నెంబర్ ను పోలీస్ శాఖ అందుబాటులోకి తెచ్చారు. అందులో నమోదు చేయబడిన వివరాల ప్రకారం ఎలాంటి ఎఫ్ ఐ ఆర్ లేకుండా భారీగా మొబైల్ ఫోన్లు రికవరీ చేసి ఫోన్ యజ మానులకు జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు అందజేశారు. సెయిర్ సిటిజన్ పోర్టల్ లో పోయిన ఫోన్ ల గురించి ఫిర్యాదు చేస్తే సెల్ ఫోన్ లో ఉన్న సమాచారం దుర్వి నియోగం కాకుండా సెల్ ఫోన్ బ్లాక్ అవుతుందని, దాని ద్వారా వెంటనే రికవరీ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఇతర జిల్లాల నుండి గుంటూరు జిల్లాకు వచ్చి ఫోన్లు పోగొట్టుకునే ప్రయాణికులు కూడా ఈ మొబైల్ వాట్సప్ సేవలు వినియోగించుకోవా లన్నారు. కర్నాటక, తెలంగాణ, వెస్ట్ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల నుండి ఎక్కువగా మొబైల్స్ రికవరీ అయినట్లు చెప్పారు.

కార్యక్రమంలో క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు , ఎఆర్ అదనపు ఎస్పీ కోటేశ్వరరావు , స్పెషల్ బ్రాంచ్ ఇన్చార్జి డి ఎస్ పి బాల సుందర రావు , స్పెషల్ బ్రాంచ్ సి ఐ శ్రీని వాసరావు , ఐటీ కోర్ యస్ ఐ శ్రీనాథ్, కరిముల్లా, రమేష్ పాల్గొ న్నారు.

బాలికపై అసభ్య ప్రవర్తన - పోక్సో కేసు

ప్రజాశక్తి-దుగ్గిరాల

మైనర్ బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేశారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం దుగ్గిరాలలోని ముర్తుజా నగర్ లో కిరాణా కొట్టు నిర్వహిస్తున్న సుమారు 55 సం వత్సరాల వయసు కలిగిన గుడిపూడి శంకర్ మంగళవారం రాత్రి సరుకులు కొనుగోలు నిమిత్తం వచ్చిన 11 సంవత్సరాల మైనర్ బాలికను ఇంటిలోకి తీసుకెళ్లి అసభ్యకరంగా ప్రవ ర్తించినట్లు తెలిసింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేరు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై ఏ శ్రీని వాసరెడ్డి బుధవారం నిందితుని అదుపులో తీసుకొని అతనిపై పోక్స్ కేసును నమోదు చేశారు.

ఆరుగురు జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-ఫిరంగిపురం

స్థానిక ఎస్టీ కాలనీ ముళ్ళ పొదల్లో బుధవారం పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకొని వారి వద్ద నుండి రూ.7,110 స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఫిరంగిపురం ఎస్ఐ తెలిపారు. పేకాట ఆడుతున్న సమాచారం మేరకు తమ స్టేషన్ సిబ్బంది తో కలిసి వారిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

చోరీ ఘటనలపై కేసులు

ప్రజాశక్తి-తెనాలి : పట్టణంలో మంగళవారం రాత్రి జరిగిన రెండు దొంగతనాలపై పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణ వన్ టౌన్ పోలీసులు వెల్ల డించిన వివరాల ప్రకారం స్థానిక రామలింగేశ్వరపేట కూచిమంచి వారి వీధికి చెందిన వజ్రాల రామకష్ణ మంగళవారం సాయంత్రం తన వ్యక్తి గత పనులపై బయటికి వెళ్లాడు .తిరిగి వచ్చిన తరువాత వెనుక వైపు గడి విరిగి ఉండటాన్ని గమనించాడు. వెంటనే బీరువా తెరిచి చూడగా అందులో రూ. లక్షన్నర విలువైన బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు గుర్తించి, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేశారు. అలాగే బాలాజీరావు పేటకు చెందిన పసుపులేటి పోతురాజు, అతని కుటుంబ సభ్యులు మంగళవారం రాత్రి నిద్రిస్తుండగా ఇంటి వెనుక తలుపు గడిని తీసుకొని లోపలికి ప్రవేశించిన దుండగులు బీరు వాలో ఉంచిన లక్ష రూపాయల విలువైన బంగారు ఆభరణాలను అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

కొనసాగుతున్న టిడిపి నిరసనలు

ప్రజాశక్తి-మాచర్ల

తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జీ జూలకంటి బ్రహ్మారెడ్డిపై హత్యా యత్నం కేసు ఆక్రమంగా నమోదు చేయటాన్ని నిరశిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ పురవీధులలో నిరసన ర్యాలీ నిర్వ హించారు. నెహ్రూనగర్ యందలి రిలే నిరహారదీక్ష కార్యక్రమంలో భాగంగా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం రిలే నిరహారదీక్షను చేపట్టారు. దీక్ష అనంతరం బ్రహ్మారెడ్డిపై ఆక్రమ కేసు నమోదును నిరసిస్తూ అంబేద్కర్‌కు వినతిపత్రం అందించేందుకు దీక్ష శిబిరం నుండి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరారు. ర్యాలీకి అనుమతి లేదంటూ పట్టణ పోలీసులు ర్యాలీని అడ్డుకున్నారు. శాంతియుతంగా జరుగుతున్న కార్యక్రమాన్ని అడ్డుకోవటం ఆన్యాయం అని దేశం పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వటం కూడ తప్పేనా అంటు నాయకులు పోలీసుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం నాయకులు పంగులూరి ఆంజయ్య, కొమెర దుర్గారావు, మంజుల వెంకటేశ్వర్లు, బండ్ల శ్రీను, కుర్రి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్ర ాబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ టిడిపి ఆధ్వర్యంలో మంగళగిరిలో జరుగు తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 21వ రోజు చేరాయి. దీక్షలో పట్నం లోని 27 వ వార్డు మహిళలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల హక్కులను కాలరాస్తూ ప్రజాస్వామ్య వ్యవ స్థలను నిర్వీర్యం చేస్తున్నాడనీ తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నా లక్ష్మీ నారాయణ అన్నారు. మండలం లోని బొల్ల వరంలో 'బాబుతో మేము సైతం'లో పాల్గొన్న ఆయన మాట్లాడారు.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 40,677
మిర్చి ఎగుమతి	: 38,822
మిర్చి నిల్వ	: 13,298

మిర్చి ధరలు

రూపాయలలో

334	10,000 - 23,500
నెం.5	13,200 - 22,000
273	9,800 - 20,000
341	10,500 - 22,000
4884	21,500 - 21,500
నాన్ ఎసి	
తేజ	9,500 - 24,000
బడిగి	10,000 - 26,000
దేవనూరు డీలక్స్	14,500 - 20,000
తాలుకాయలు	5,000 -14,500
ఎసి	
334	12,000 - 22,000
నెం.5	9,000 -14,000
341	14,000 - 22,500
సూపర్ 10	20,000 - 20,000
తేజ	10,000 - 23,300
బడిగి	10,000 - 26,000
దేవనూరు డీలక్స్	16,500 - 19,500
తాలుకాయలు	5,500 -13,000

దావా సమన్లు

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S. No. 217/2020

Between :

కొవ్వూరి గోపాలరెడ్డి ...వాది

మరియు

సయ్యద్ ఖాసిం ...ప్రతివాది

ప్రతివాది : **సయ్యద్ ఖాసిం,** S/o. ఆదామ్, వయస్సు 47 సం॥లు, ముస్లిం, R/o. డో.నెం. 3-21-25, పెదచెరువు, నరసారావుపేట, నరసారావుపేట మండలం, గుంటూరు జిల్లా, నరసారావుపేట JCJC లిమిట్స్

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 06-11-2023 తేదీన పై కోర్టు నందు ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు అనుసరించి)

కోటిపల్లి లోవరాజు
జి. మల్లేశ్వరరావు
అడ్వకేట్స్, రామచంద్రపురం.
రామచంద్రపురం ది.04-10-2023 సెల్: 9848950994

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.NO. 1222 OF 2023

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager ...Plaintiff

And

Dr. Krishna Rao Appasani, S/o Sri Ramamurthy, aged about 64 years, occ; Government employee, Scientist , R/o . Science City Of Andhra Pradesh, A.P. secretariat, R.No. 170, Building-4, Velagapudi - 522237.A.P. ...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.4,44,649.77Ps. (Rupees Four Lakh Forty Four Thousand Six Hundred Forty Nine and Seventy Seven Paise only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to **29.11.2023** for your appearance in person or through duly appointed Advocate at **10-30A.M** and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
HNo. 16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500036

బహిరంగ ప్రకటన

నా క్లయింట్స్ అయిన గుంటూరు సిటి, 6/14వ లైను, బ్రాడీపేట, శుభోదయ అపార్ట్‌మెంట్స్ కాపురస్తులు 1. మైనేని శ్రీనివాసరావు 2. మైనేని రత్నశ్రీ వురఫ్ మాదల రత్నశ్రీ అను వారల సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్స్ పేర్లతో 26-09-2007వ తేదీన విక్రయ దస్తావేజు నెం.12892/2007రుగా గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు పొందిన గుంటూరు గ్రామ డి.నెం.778/యఫ్. 778/3జి, 778/3హెచ్ ర్లు మింజుమలె బ్లాకు నెం.11రు, పాత వార్డు నెం.9రు, డోరు నెం.17-11-19రు గల గుంటూరు సిటి, పొన్నూరు రోడ్డు, పంచవటి అపార్ట్‌మెంట్స్ నందలి 5వ బ్లాకు లోని సెకండ్ ఫ్లోర్ నందలి నెం.204రు ఫ్లాట్‌కు సంబంధించినట్టి దస్తావేజు మరికొన్ని దస్తావేజులను నా క్లయింట్స్‌లోని నెం.1రు వారు అయిన మైనేని శ్రీనివాసరావు గారు ఫోటోస్టాట్ తీసుకొను నిమిత్తం తన ఆనందపేటకు వెళ్ళి చూడగా సదరు దస్తావేజులు గల సంచి కనిపించ లేదు. ఆ చుట్టుప్రక్కల ఎంత వెతికిననూ దొరకలేదు. కావున సదరు దస్తావేజులు గల సంచి ఎవరికైనను దొరికిన యెడల నా క్లయింటుకు గాని, ఈ క్రింది అడ్రస్ నందు గాని అందజేయువలసినది. అట్లుగాక సదరు దస్తావేజులను ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతములు జరిపిన యెడల నా క్లయింట్స్ తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయడమైనది.

పి. చిన్నప్ప, అడ్వకేట్,
ఆర్.డి.ఓ. ఆఫీస్ ఎదురు,
గుంటూరు,
సెల్ నెం.8328352125

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్ : 6-9-18/ఎ, 1వ అంతస్తు, 9/1 అరండల్‌పేట, లిబాస్ బిల్డింగ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ ప్రక్కన, గుంటూరు.
1st ఫ్లోర్, మహావీర్‌కాలేజ్ ఎదురు, మెయిన్‌రోడ్, గుంటూరు- నల్లచెరువు
బ్రాంచ్ ఆఫీస్ : రేపల్లె.

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-10-2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 424.20 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్

కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్

H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

ప్రకటన

మా క్లయింట్స్ గుంటూరుజిల్లా, మెల్లెంపూడి గ్రామ కాపురస్తులు ఆరుమళ్ళ అప్పిరెడ్డి గారి కుమారులు 1) ఆరుమళ్ళ శ్రీనివాసరెడ్డి, 2) ఆరుమళ్ళ వేణుగోపాలరెడ్డి గార్ల సంజాయిషీ పొంది తెలియజేయునది.

ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్థి మా క్లయింటులకు వారి తండ్రిగారైన ఆరుమళ్ళ అప్పిరెడ్డి ది. 16-2-2022వ తేదీన వ్రాసిన వీలునామా ద్వారా సంక్రమించినది. సదరు వీలునామా అదేరోజున మంగళగిరి జాయింట్ సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో దస్తావేజు నెం. 27/2022 రుగా రిజిస్ట్రరు కాబడియున్నది. దరిమిలా ది. 26-6-2022 వ తేదీన మా క్లయింట్స్ తండ్రిగారైన ఆరుమళ్ళ అప్పిరెడ్డి గారు మరణించినారు. వీరి మరణానంతరం షెడ్యూలాస్థిని మా క్లయింట్స్ స్వాధీన పరచుకొని సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో అనుభవించుచున్నారనియు, అది అట్లుంగా సదరు ఆస్తిని పట్టాదారు పాసుబుక్ భూ యాజమాన్యపు హక్కుపత్రం మరియు వెబ్‌ల్యాండ్ అడంగల్ నందు పేరు మార్పు చేయుటకు అర్జీ నెం. FPLM 71110011667 & FPLM 71110011668 ద్వారా సంబంధిత అధికారి ముందు అర్జీ దాఖలు పరిచినారు. కావున సదరు ఆస్తిపై పట్టాదారు పాస్‌బుక్, భూ యాజమాన్యపు హక్కుపత్రం మరియు వెబ్ ల్యాడ్ అడంగల్ నమోదు విషయమై ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరములు వున్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినములలో నాకు గానీ, మా క్లయింట్స్‌కు గానీ రిజిష్టరు పోస్టు ద్వారా తెలియపరచగలరు. లేనిచో సదరు ఆస్తి నిర్వివాదాంశమైనది అని భావించబడును. దరిమిలా వచ్చు ఎట్టి అభ్యంతరములు సదరు ఆస్తిని గానీ, మా క్లయింట్స్‌ని గాని బాధ్యులను చేయజాలవని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూల్

1వ అయిటమ్ : గుంటూరు డి. మంగళగిరి సబ్ డి. ఇలాకా, తాడేపల్లి మండలం, గుండిమెడ గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన గుండిమెడ గ్రామం తాలూకు సర్వే నెం. 297బి దాఖలా య. 0-77 సెంట్లు భూమికి హద్దులు :
తూర్పు :లిం.6.0లు జాయింటు మొటకాలువ హద్దు
దక్షిణం : లిం.9.0లు వెడల్పు గల జాయింట్ నడవి కొంతవరకు బావి మరియు లిం. 6.0లు మొటకాలువ కొంతవరకు హద్దు.
పడమర : కొల్లి శ్రీనివాసరెడ్డి గారి భూమి హద్దు
ఉత్తరం : నేను సర్వే నెం.296లో కొన్న య.0.13 1/2 సెంట్లు భూమి హద్దు.
ఈ హద్దుల మధ్య య.0.77 సెంట్లు లేక హె 0.308 భూమిన్నీ.

2వ అయిటమ్ : గుంటూరు డి. మంగళగిరి సబ్ డి. ఇలాకా, తాడేపల్లి మండలం, గుండిమెడ గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన గుండిమెడ గ్రామం తాలూకు సర్వే నెం. 296బి దాఖలా య.0.49 1/2 సెంట్లు భూమికి హద్దులు :
తూర్పు : లిం.6.0లు జాయింటు మొటకాలువ హద్దు
దక్షిణం : 1వ ఐటమ్ ఆస్తి కొంత వరకు, కొల్లి శ్రీనివాసరెడ్డి గారి భూమి కొంత వరకు హద్దు
పడమర : బకింగ్‌హాం కెనాల్ కాలువ కట్ట మరియు జంగా శ్రీధర్ రెడ్డిగారి సపోటా తోట హద్దు.
ఉత్తరం : జంగా శ్రీధర్‌రెడ్డి వగైరా భూమి హద్దు.
ఈ హద్దుల మధ్య య.0.49 1/2 సెంట్లు లేక హె 0-19.8 ర్లు భూమిన్నీ, ...1,2 అయిటమ్‌లు కలిపి ఏకఖండముగా వున్న య.1.26 1/2 సెంట్లు శేరీ మెరక భూమి.

ఇట్లు
మేడసాని వెంకటేశ్వరరావు
నోటరీ / అడ్వకేటు,
40-11-13, ఎన్‌టిఆర్ సర్కిల్,
పటమట, విజయవాడ.
సెల్ : **94408 48222.**

ఉపాధి హామీపై గ్రామసభ

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండల కేంద్రమైన బెల్లంకొండ పంచాయతి కార్యాలయంలో ఉపాధి హామీపై బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డిపర్తి జ్యోతి సముద్రం మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరికీ వంద రోజులు పని దినాలు కల్పించాలని, ఉపాధి హామీ పనులు చేసే ప్రతి కూలీకి తగిన వేతనం చెల్లించాలని అన్నారు. పంట కాలువల పూడికతీత, రోడ్డుకు ఇరువైపులా కాలవలు తీయడం, ముళ్ళ పొదల తొలగింపు వల్ల గ్రామంలో సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఒ కోటమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ మెట్లు, వార్డు నెంబర్ సయ్యద్ జానీ తదితరులు పాల్గొన్నారు.

దళిత-ఆదివాసి మేనిఫెస్టో-2024పై 7న జిల్లా స్థాయి సదస్సు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రాష్ట్రంలో 23 శాతం పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన ప్రజలు ఉన్నారని, స్వాతంత్ర్య వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా ఎస్సీ, ఎస్టీల జీవితాలు అదేవిధంగా దళిత,గిరిజన వాడలు అభివృద్ధికి నోచుకోలేదని దళిత, గిరిజన బడ్జెట్ వాచ్ రీజనల్ కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అన్నారు. దళిత, ఆదివాసీ మేనిఫెస్టో 2024 జిల్లా స్థాయి సదస్సును నరసరావుపేట స్టేషన్ రోడ్డులోని విజయ్ రెసిడెన్సీలో శనివారం నిర్వహించనున్నట్టు తెలిపారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా దళిత,గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ పాల్గొంటారని, ఆయా కులాలకు అవసరమైన అంశాలపై చర్చించి డాక్యుమెంటేషన్ తయారు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా దళితులు,గిరిజనులు సామా జిక, రాజకీయ ఆర్థిక రంగాల్లో ఎదుర్కొంటున్న సవాళ్లు మొదలైన అంశాలపై చర్చించేందుకు జిల్లా స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని, దళిత,గిరిజన సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్లు

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు వాగ్దేవి విద్యార్థులు

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

అండర్ 18 అసోసియేషన్ జిల్లా స్థాయి ఖో ఖో పోటీలలో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. ఈనెల 1న పట్టణ సమీపంలో లింగంగుంట్ల గ్రామ పరిధిలోని శంకర భారతిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన జిల్లా స్థాయి ఖో ఖో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. ఈ కళాశాల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు మాటాడుతూ ఈ నెలలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో వారు పాల్గొంటారని చెప్పారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో సత్కరించారు. కాట్ల రామకోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కష్ణారావు, పివి అచ్యుతరావు, ఫిజికల్ డైరెక్టర్ రాయల ఆంజనేయులు అభినందించారు.

ట్రామా ఉంటేనే ప్రాణం దక్కేది

- చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు కరువు
- ఒంగోలు లేదా గుంటూరు వెళ్లాల్సిందే
- అత్యవసర వైద్యం లేక ప్రాణాలు విడుస్తున్న క్షతగాత్రులు
- గణపవరం వద్ద ట్రామాకేర్ నిర్మించాలని ప్రజల వినతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రోడ్డు ప్రమాదాలు జరిగితే బాధి తులకు అత్యవసర సేవలందించే ట్రామా కేర్ సౌకర్యం ప్రస్తుత పరిస్థితుల్లో పట్టణానికి చాలా అవసరం. ప్రమాదాలు జరిగితే అధునాతన వైద్య సేవల కోసం 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుంటూరుకు వెళ్లే పరిస్థితి. దీంతో, సరైన సమయానికి వైద్యం అందక మార్గమధ్యంలోనే ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. కొన్ని రోజుల క్రితం స్థానిక అడ్డరోడ్డు వద్ద జరిగిన ప్రమాదంలో విద్యార్థిని వాజిత ప్రాథమిక వైద్యం నంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తీసుకువెళ్లే క్రమంలో ప్రాణాలు విడిచింది. మరో విద్యార్థి కట్టా కృష్ణ మృత్యువుతో పోరాడి గుంటూరు హాస్పిటల్ లో ప్రాణాలు విడిచిన సంగతి విదితమే. మేదరమెట్ల నుంచి బోయపాలెం వరకు ఉన్న సుమారు 65 కిలో మీటర్ల దూరంలో ఏవైనా ప్రమాదాలు జరిగితే వైద్యం కోసం ఒంగోలు లేదా గుంటూరులోని ట్రామాకేర్ హాస్పిటల్స్‌కు తీసుకువెళ్లాల్సిందే. ఈ మార్గం మధ్యలో ఎక్కడ ట్రామాకేర్ ఆసుపత్రులు లేవు. జాతీయ రహదారి కావడంతో విజయవాడ నుంచి బెంగళూర్‌కు, చెన్నై వరకు వాహనాల రద్దీగా నిత్యం ఉంటుంది. ప్రాథ మిక చికిత్స కోసం మాత్రమే చిలకలూరిపేట పట్టణములో ప్రభుత్వ ఆసుపత్రి ఉంది. ఇది 100 పడకల ఆసుపత్రి. ఇక్కడ సరైన వైద్య సౌకర్యాలు లేవు. ప్రధాన రహదారి పక్కనే ఓగేరు వాగు వద్ద నుంచి గణపవరం వద్ద గల కుప్పగుంజి వాగు ప్రాంతంలో ఈ ట్రామాకేర్ ఆసుపత్రిని నిర్మిస్తే కనుక, ప్రమాదాలు జరిగిన కొద్ది సమయానికే బాధితులకు అత్యవసర వైద్యం అందే అవకాశం ఉంటుందని ప్రజలు అంటున్నారు. ఈ విష యమై సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఆలోచించి వెంటనే తగు చర్యలు తీసుకోవా లని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు స్టాప్ బోర్డులు

ప్రజాశక్తి - వినుకొండ

పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు తీసుకుంటున్నామని నరసరావుపేట డిఎస్పి కెవి మహేష్ తెలిపారు. వినుకొండ పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో స్థానిక మార్కాపురం రోడ్డులోని అయ్యప్ప స్వామి గుడి వద్ద ఏర్పాటుచేసిన స్టాప్ బోర్డులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ వినుకొండ మండలం అందుగుల కొత్తపాలెం వద్ద నుండి విఠంరాజుపల్లి గ్రామం కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు స్టాప్ బోర్డులు, రంబులు, టైర్లు స్ట్రిప్స్, రేడియం రిఫ్లెక్టర్లు, సిసి కెమె రాలు, ప్రమాద హెచ్చరికల సూచికల బోర్డులు ఏర్పాటు చేసి నట్లు చెప్పారు. స్టాప్ బోర్డులు, రంబులు, టైర్లు రహదారిపై ఏర్పాటు చేయడం వలన వేగాన్ని నియంత్రించడం జరుగు తుందని తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు సాధ్యమవుతుం దని తెలిపారు. విఠంరాజుపల్లి నుండి అందుగల కొత్తపాలెం వరకు 20 కిలోమీటర్ల లోపు కిలో మీటర్ లేక 2 కిలోమీటర్ల మధ్య స్టాప్ బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అందుగుల కొత్తపాలెం వరకు జరుగుతున్న వరుస రోడ్డు ప్రమాదాల దృష్ట్యా ఉంచుకొని నివారణ చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

డ్రంకెన్ డ్రైవ్, అతి వేగాల నివారణకు చర్యలు తీసు కుంటు న్నట్లు వివరించారు. కార్యక్రమంలో విను కొండ రూరల్ సిఐ సుధాకర్, అయినవోలు ఎస్సై అనిల్ పాల్గొన్నారు.

కమలేష్ కమిటీ సిఫార్సులను అమలు చేయండి

ప్రజాశక్తి - మాచర్ల

ఆల్ ఇండియా గ్రామీణ బ్యాంక్ యూనియన్ డాక్ సేవక్ యూనియన్,నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ పిలుపు మేరకు ఆ శాఖ ఉద్యోగులు ఒక్కరోజు సమ్మె చేశారు. స్థానిక ఉపతపాల శాఖ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో మాచర్ల సబ్ డివిజన్ జిడిఎస్ ప్రెసిడెంట్ రామారావు, స్పెషల్ చెన్నకేశవ శర్మలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వారి కోసం కమలేష్ కమిటీ సిఫార్సులను అంద జేసి చాలాకాలమైందని అన్నారు. ఏడేళ్లయినా ఆ సిఫారసులు అమలు చేయకపోవడం వల్ల, ఉద్యోగులు చాలా నష్టపోతున్నారని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో జి ఎల్ ఎస్ శర్మ, భాస్కర్, మహేష్ పాల్గొన్నారు.

ఎన్ఐఎ దాడులు దుర్మార్గం.. ఉపా కేసులు ఎత్తివేయాలి

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

ఈనెల 2 న 62 మంది పౌర హక్కుల, ప్రజా సంఘాల, న్యాయవాదులపై ఎన్.ఐ.ఏ దాడులు దుర్మార్గమని దాడులను ఖండిస్తున్నామని పిడిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రకాష్ నగర్ లోని ఎన్జీఓ హోం లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైవి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో మహాత్మా గాంధీ జయంతి రోజున ఉదయం 6 గంటలకు దేశవ్యాప్తంగా ఉన్న ఎన్.ఐ.ఏ అధికారుల పర్యవేక్షణలో రెండు రాష్ట్రాలలో 62 ప్రాంతాల్లో ఏకకాలంలో పథకం ప్రకారం ఈ దాడులు కొనసాగాయన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో పిడి ఎం జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ ఇంట్లో లేని సమయంలో తాళాలు పగలగొట్టి సోదాలు చేసి ఇంటిని సీజ్ చేశారన్నారు. నరసరావుపేట మండలం జొన్నలగడ్డలో పిడిఎం సీనియర్ నాయకులు నల్లపాటి రామారావు ఇంటిపై దాడి చేసి ఆయన సెల్ ఫోన్స్ 3, మూడు బ్యాంకు పుస్తకాలు సీజ్ చేశారన్నారు. ఈ రెండు ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున పోలీసు బలగాలు మోహరింప చేసి చుట్టుపక్కల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురి చేశారని పిడిఎం నాయకులను అవవ వానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లా కొరిశపాడు పిడిఎం రాష్ట్ర కార్యదర్శి కె. వెంకటేష్, కాకుమాను మండలం కొండపాటూరు రాష్ట్ర కమిటీ సభ్యులు తమలపాకుల సుబ్బారావు, మంగళగిరి మండలం డోలాస్ నగర్ కు చెందిన ఎం. క్రాంతి కుమార్, శ్రీకాకుళం జిల్లా పలాస మండలం మాకనపల్లికి చెందిన వీరస్వామి తదితరుల ఇళ్లపై పోలీసు బలగాలను మోహరింప చేసి దాడులు చేశారన్నారు. పౌర హక్కుల సంఘం, కె.ఎన్.పి.ఎస్, సిఎంఎస్, పికెయం, ఏబీఎమ్ఎస్, హెచ్ఆర్ఎఫ్, పికెఎస్, సి.ఆర్. పి.పి, ఐఏపీఎల్, తదితర సంఘాలపై, న్యాయవాదులపై దాడులు చేసి, సెల్ ఫోన్లను, వివిధ ప్రచురణ సంస్థలు ప్రచురించిన పుస్తకాలను కూడా సీజ్ చేశారని బహిరంగ మార్కెట్లో దొరికే విప్లవ సాహిత్య పుస్తకాలు పిడిఎం నాయకుల వద్ద ఉండడాన్ని తప్పు పట్టడం ఏంటని ప్రశ్నించారుకడప జిల్లా పొద్దుటూరు సి.ఎం.ఎస్ సభ్యురాలు పద్మ వద్ద ఉన్న రూ.13 లక్షలకు సంబంధించి ఆధారాలు ఉన్నప్పటికీ వాటిని పరిగణనలోకి తీసు కోకుండా సీజ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంత పురం జిల్లా కదిరి దగ్గర ఆర్ చంద్ర పీకే ఎస్ ఆయుధం బుల్లెట్లు దొరికాయని తప్పుడు కేసు పెట్టడం, ఉపా కేసులు చేస్తున్న న్యాయవాదుల ఇళ్లపై కూడా దాడులు చేయడం ఎన్ఐఎకు తగదన్నారు.ఈ దాడులు వెంటనే నిలుపుదల చేసి ఉపా కేసులు ఎత్తివేయాలని, ఎన్ఐఎ ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్ఐఎ దాడులను ఖండించిన వారిలో పిడి ఎం నాయకులు ఎన్.రామారావు, జి.రామ కృష్ణ , సిఎల్సి నాయకులు చికెన్ చిన్న ఉన్నారు.

రవాణా కార్మికులకు ప్రమాదకరంగా జీవో 21

- పెనాల్టీలు తగ్గించి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి
- సమస్యల పరిష్కారం కోసం రేపు చలో విజయవాడ

ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.శివాజి

ప్రజాశక్తి - మంగళగిరి

రవాణా రంగ కార్మికులకు ప్రమాదకరమైన జీవో 21 రద్దు చేయాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భారీగా పెంచిన ఫీజులు పెనాల్టీలు తగ్గించాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ఎన్.శివాజి డిమాండ్ చేశారు. ఈ అంశాలపై ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్, ఆటో డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించే చలో విజయవాడకు రవాణా కార్మికులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు కార్మికుల సమావేశం స్థానిక టాటా మ్యాజిక్ ఆటో స్టాండ్ వద్ద కె.కొండలు అధ్యక్షతన బుధవారం జరిగింది. శివాజీ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతోపాటు ఇన్సూరెన్స్ ధరలనూ పెంచిందని, రవాణా రంగాన్ని ఆదాయ వనరుగా భావించి తీవ్రమైన భారాలు మోపుతోందని విమర్శించారు. ఈ పదేళ్లలో ఇంధన ధరలు రెట్టింపయ్యాయన్నారు. కార్మికులకు ప్రమాదకరమైన మోటార్ వాహన చట్ట సవరణ చేయగా దాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుక వైసిపి ప్రభుత్వం జీవో 21ను జారీ చేసిందన్నారు. చిన్న చిన్న పొరపాట్లకు కూడా తీవ్రమైన శిక్షలు విధించడం, 304ఎ వంటి ప్రమాదకరమైన సెక్షన్లు కట్టడం, జైలుకు పంపించడం వంటి చర్యలకు పూనుకున్నారని ఆందోళన వెలిబుచ్చారు. రోడ్ టాక్స్, గ్రీన్ టాక్స్ పేరుతో పెద్దఎత్తున పన్నులు వసూలు చేస్తున్నా రాష్ట్రంలో ఏ ఒక్క రోడ్డు కూడా సరిగ్గా వేయలేదని, దీని వల్ల ప్రమాదాలు జరగడంతో పాటు, వాహనాలు తీవ్ర స్థాయిలో మరమ్మతులకు గురవుతున్నాయని చెప్పారు. మరోపక్క ఫీజులు, పెనాల్టీలు పెంచడంతోపాటు, స్పేర్ పార్ట్ ధరలు పెంచారన్నారు. ఇ-చలానాలు, కేసులు రాస్తూ వాహనాలు రోడ్లపై నడపలేని దుస్థితికి తెచ్చారన్నారు. ప్రభుత్వం ఒకపక్క ఉద్యోగాలు కల్పించకుండా మరోపక్క స్వయం ఉపాధి పొందుతూ, ప్రైవేటు ఫైనాన్స్ దగ్గర అప్పులు తీసుకొని కుటుంబం పోషణ చేసుకుంటున్న రవాణా రంగ కార్మికులపై భారాలు మోపడం దారుణమన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం చేపట్టే పోరాటంలో కార్మికులంతా కలిసి రావాలని, విజయవాడ అలంకార్ సెంటర్లో శుక్రవారం జరిగే మహాధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో షేక్ ఖాసిం, షేక్ బాషా, హనుమంతరావు, యు.సాంబయ్య, నవీన్, ఎ.వెంకటేశ్వరరావు, సిహెచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న ఎపిజిఇఎ నాయకులు

సస్పెండైన ఉద్యోగుల్ని విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

సస్పెన్షన్‌కు గురైన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా కోరారు. ఈ మేరకు గుంటూరు నరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరికి ఎపిజిఇఎ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. గుంటూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను సస్పెన్షన్ చేసి ఇప్పటికి 7 నెలలు అయినా తిరిగి విధుల్లోకి తీసుకోలేదని చెప్పారు. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించారని, విధుల్లోకి తీసుకుంటామని హామీనిచ్చారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కరిముల్లా షాఖాదరి, ఉపాధ్యక్షులు శ్యామ్, కార్యదర్శి కోటా సాహెబ్, నగర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని అవిష్కరిస్తున్న అవుతు సీతానగేష్‌రెడ్డి

మార్కెట్ యార్డులో ఆధునీకరణ పనులు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ పరిపాలన భవనం ఆధునీకరణ పనులకు ఎమ్మెల్యే ఎ.శివకుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. యార్డు పరిపాలన భవనంలో శిలాఫలకాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ అవుతు సీతానగేష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు రూ.25 లక్షలతో భవనం ఆధునీకరణ చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి జెవి సుబ్బారావు, ఎంపిపి సిహెచ్.శ్రీనివాస రావు, వైస్‌చైర్మన్ వి.కృష్ణ, డైరెక్టర్లు ఎ.చంద్రారెడ్డి, ఎ.సాంబశివరావు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజినీరు డి.శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్, సంజీవరెడ్డి, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ఎలుకల నివారణకు విషపు ఎర

తయారీ, వినియోగంపై రైతులకు అవగాహన

చేబ్రోలులోని పొలాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - చేబ్రోలు

ఎలుకల బారి నుండి పైరును కాపాడుకోవడానికి సామూహిక ఎలుకల నివారణ చేపట్టాలని రైతులకు అధికారులు సూచించారు. ఈ మేరకు మండల కేంద్రమైన చేబ్రోలులోని రైతు భరోసా కేంద్రం వద్ద బుధవారం అవగాహన కల్పించారు. ఎలుకలను నివారించే విషపు ఎర తయారీపై గుంటూరు పెస్టిసైడ్స్ ల్యాబ్ నుండి వచ్చిన ఎడిఎ సిహెచ్.తిరుమలదేవి వివరించాఉ. వ్యవసాయ శాఖ అందించే బ్రోమోడోయోలిన్ మందు ఎలుకల నివారణకు బాగా ఉపయోగపడుతుందని, ఒక హెక్టారు (రెండున్నర ఎకరాలు)కు 480 గ్రాములు నూకలు 10 గ్రాముల బ్రోమోడయోలిన్ మందు, 10 గ్రాముల విజిటేబుల్ ఆయిల్ కలిపి విషపు ఎర మిశ్రమాన్ని తయారు చేసుకోవచ్చని చెప్పారు. ఈ మిశ్రమాన్ని 10 గ్రాములతో చిన్న చిన్న పొట్లాలుగా చేసుకుని ఎలుకల బొరియల వద్ద ఉంచాలని వివరించారు. రైతులు ఎవరికి వారే ఎలుకల నివారణ ప్రయత్నం చేస్తే పెద్దగా ఉపయోగం ఉండదని, అన్ని పొలాల రైతులు ఏకకాలంలో చేయడం ద్వారా పిలకలు తొడిగే దశలో ఉన్న వరి పైరును కాపాడుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసా యాధికారి బి.శ్రీనివాస నాయక్, పొన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.రామకోటేశ్వరి, మండల వ్యవసాయ సలహా మండలి సభ్యులు బి.అప్పిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కాకుమాను

మండల కేంద్రమైన కాకుమానుతోపాటు కొండపాటూరు, అప్పాపురం, రేటూరు, బోడిపాలెం, గరికపాడు, బి.కె.పాలెం, వల్లూరు, చినలింగాయపాలెం, పాడ్రపాడు, కెజిపాలెం, తెలగాయపాలెం తదితర గ్రామాల్లో బుధవారం సామూహిక ఎలుకల నివారణ చేపట్టినట్లు మండల వ్యవసాయ అధికారి కె.కిరణ్మయి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన ఎలుకల మందును రైతులకు అందించారు. ఈ మందును నూనె, నూకలతో కలిపి చిన్న పొట్లాలుగా చేసి ఎలుకల బొరియల వద్ద ఉంచాలని చెప్పారు. కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్ ఎన్.శివరామకృష్ణయ్య, ఎంపిపి ఆర్.శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి గుల్జార్ బేగం, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఇళ్లు కట్టాలంటున్నారు.. రోడ్డు మాత్రం వేయరు..

జగనన్న కాలనీలో రోడ్లను పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కొల్లిపర

జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం సీనియర్ నాయకులు శివసాంబిరెడ్డి కోరారు. ఈ మేరకు మండలంలోని దావులూరులో జగనన్న కాలనీని స్థానిక సిపిఎం నాయకులు జె.ముక్కంటితో కలిసి బుధవారం పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలు తెసుకున్నారు. ఇళ్ల నిర్మాణం చేపట్టడి అని చెబుతున్న అధికారులు రహదారి మాత్రం వేయించడం లేదని పలువురు వాపోయారు. నిర్మాణ సామగ్రిని లే అవుట్ వద్దకు తీసుకెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని, బురద రోడ్లు కావడంతో బాడుగ ఎక్కువ చెల్లించాల్సి వస్తోందని చెప్పారు. కాలనీకి రాకపోకలకూ యాతనగా ఉందన్నారు. ఈ సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని, సదుపాయాలు కల్పించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.

ప్రత్తిపాడులో రేపు జగనన్నకు చెబుదాం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని తహశీల్దార్ కార్యాలయం వద్ద మండల స్థాయి 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ శ్రీరమ్య తెలిపారు. ఈ మేరకు తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో బుధవారం సమావేశమయ్యారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమ నిర్వహణపై ప్రజలకు సమాచారం ఇవ్వాలని, వారు తమ సమస్యలపై అర్జీలు ఇచ్చేలా మైక్ ద్వారా ప్రచారం చేయాలని చెప్పారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. తహశీల్దార్ సిద్ధార్థ మాట్లాడుతూ గ్రామల్లోని సమస్యలపై ప్రజలు అడిగి సందర్భంలో వాటికి సమాధానం ఇచ్చేలా అన్ని అంశాలపైనా అవగాహన పెంచుకుని రావాలని సూచించారు.

రాష్ట్ర జట్టుకు ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం తదితరులు

హ్యాండ్‌బాల్ జాతీయ స్థాయి పోటీలకు నారాకోడూరు జెడ్‌పి విద్యార్థులు

ప్రజాశక్తి - చేబ్రోలు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్‌లో ఈనెల చివరి వారంలో నిర్వహించే జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు నారాకోడూరు జెడ్‌పి పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం బి.వెంకటేశ్వరరావు, పిఇటి ఎన్.ఉమామహేశ్వరి తెలిపారు. ఈ మేరకు ఎంపికైన విద్యార్థులు కె.డేవిడ్‌రాజు, ఎమ్‌డి బషీర్, ఎస్.అలేఖ్యను పాఠశాలలలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు. గతనెల 29న తెనాలిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో గుంటూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన తమ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబర్చారని, జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారని చెప్పారు. జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించే వీరు అక్కడ ఉత్తమ ప్రదర్శన కనబర్చాలని ఆకాంక్షించారు. ఎంపికైన వారిని స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా పరిధిలోని ప్రభుత్వ ఐటిఐలల్లో ఆగస్టు 2023 ఐదో విడత ప్రవేశానికి అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో(iti.ap.gov.in) దరఖాస్తు చేసుకోవాలని జిల్లా స్థాయి శిక్షణా సంస్థ సంచాలకులు బి.ఎస్.ఎస్.వి.ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 7వ తేదీ మధ్యాహ్నం 12 గంటల్లోపు దరఖాస్తు చేసుకోవాలని, నెట్ సెంటర్‌లోగానీ, దగ్గరలోని ప్రభుత్వ ఐటిఐలలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈనెల 9న అభ్యర్థులకు కౌన్సెలింగ్ ఉంటుందని, 0863-234720, 8333973929, 7386885639 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. రిజిస్ట్రేషన్‌కు పదో తరగతి మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రం, టిసి, విద్యార్థి, తల్లిదండ్రుల ఆధార్ జిరాక్స్‌లు, విద్యార్థి ఫొటో, మెయిల్ ఐడి, విద్యార్థి, తల్లిదండ్రుల ఫోన్ నంబర్లు, రెసిడెన్షియల్ అడ్రస్ కావాల్సి ఉంటుందని తెలిపారు.

పెదకూరపాడు తహాశీల్దార్‌గా జియా

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు మండలం తహాశీల్దార్ గా జియా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామ రెవిన్యూ అధికారులు, రెవిన్యూ సిబ్బంది ఘనంగా సత్కరించారు.

మినుము బ్యాగులను రైతులకు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కె.దేవరాజ్, ఏవో ఆర్ రామారావు

ప్రత్యామ్నాయ పంటల సాగుకు విత్తనాలు

ప్రజాశక్తి-ఈపూరు

ప్రత్యామ్నాయ సాగుకు అవసరమైన మినుము, పెసర,కంది విత్తనాలను రాయితీపై ప్రభుత్వం అందజేస్తుందని ఏవో ఆర్ రామారావు అన్నారు. మండలంలోని కొచ్చర్ల గ్రామంలో రైతులకు మినుము బ్యాగులను బుధవారం గ్రామ సర్పంచ్ కోపెల దేవరాజ్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఈపూరు ఆర్బికేలో 5 క్వింటాలు, కొచ్చర్ల ఆర్బికేలో 45 క్వింటాళ్ల మినుములు అందుబాటులో ఉంచామన్నారు. ఎకరాకు 8 కేజీలు అవసరమని నాలుగు కేజీల బ్యాగు రూ. 470లు కాగా ప్రభుత్వ రాయితీ రూ.376 పోను రైతులు రూ. 94 లు చెల్లించాలన్నారు. అలాగే, పెసర,కంది సాగుకు మొగ్గు చూపే రైతులకు మేలైన రకాలను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. మండలంలో వ్యవసాయ బోరు బావుల కింద సాగుచేసిన 2,112 ఎకరాలను ఈ క్రాప్ లో నమోదు చేశామని ఈక్రాప్ నమోదు చేసుకున్న రైతులు ఈ కేవైసీ నమోదు చేసుకోవాలన్నారు. ఈనెల 8వ తారీకు ఈకేవైసీ నమోదుకు చివరి తేదీ అని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని అన్ని ఆర్బికె కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. శనగలు త్వరలో అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఏఈఓ అప్పారావు పాల్గొన్నారు.

డాక్టర్ సరికొండ రమాదేవికి అవార్డు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లికి చెందిన సాహితీ వేత్త సరికొండ రమాదేవికి నేషనల్ విజన్ ఎక్స్ లెన్స్ అవార్డు 2023 ప్రధానం చేశారు. లిటిల్ ఛాంప్స్ అకాడమీ, బెజవాడ కల్చరల్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్యర్యంలో వినుకొండలోని విష్ణుకుండినగర్ తారకరామ కళ్యాణ మండపములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో రెండు రాష్ట్రాల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులకు గురు బ్రహ్మ అవార్డు ప్రదాన చేశారు. భరత నాట్యములో ప్రావీణ్యం పొందిన బాలికలకు, ఉపాధ్యాయులకు నంది, ఐరావతం పురస్కారాలను, చిత్రకారులు, కళా కారులకు మయూర పురస్కారాలను ప్రదానం చేశారు.

ఆరోగ్యాంధ్రప్రదేశే లక్ష్యం

ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రక్తపరీక్ష చేయించుకుంటున్న మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-నకరికల్లు

ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. దేచవరంలో బుధవారం జరిగిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 45 రోజులు పాటు జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా సామాన్యులు, పేద ప్రజల అనారోగ్య సమస్యలు, అంతర్గత వ్యాధులను గుర్తించి మెరుగైన వైద్య చికిత్సలు నిర్వహించి, వారికి అవసరమైన మందులు ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. కొంతమంది ప్రతిపక్ష నాయకులు రాష్ట్రం అభివృద్ధి చెందలేదని విమర్శిస్తున్నారు కానీ గ్రామాలలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి ప్రజల ముంగిటికే ప్రభుత్వ పాలన తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్‌దేనని అన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి వచ్చినా మళ్లీ జగనే అధికారంలోకి వస్తారని అన్నారు. అనంతరం, ఆరోగ్య సురక్ష క్యాంపులో రాంబాబు రక్తపరీక్ష చేయించుకున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, జెడ్పిటిసి హరీష్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు మేడం ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహాశీల్దార్ నగేష్, ఎంపీడీవో బండి శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్లు నాగమణి,వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ ,బాలకృష్ణ, రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

పేద వర్గాలకు విద్యా,వైద్య రంగాలలో ఉత్తమమైన సేవలు అందించడం ద్వారా వారికి ఆర్థిక ఉపశమనం లభిస్తుందని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని చాగంటివారిపాలెం గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మెడికల్ కిట్లను రోగులకు అందించారు. కార్యక్రమంలో నాయకులు ఎంజెఎం రామలింగారెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, గొలమారి రామిరెడ్డి,పీలా లక్ష్మణ్, డిప్యూటీ తహాశీల్దార్ లక్ష్మీ ప్రసాద్,ఈవోఆర్డి రూపావతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కాలేజీలో అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-మాచర్ల

స్థానిక ఎస్‌కెబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజి ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి బుధవారం పరిశీలన చేశారు. ఈ నెల 6, 7 తేదిలలో నాక్ బృందం కళాశాల పరిశీలనకు వస్తున్న నేపథ్యంలో కళశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు కేటయించటం జరిగింది. ప్రధాన రహదారి నుండి కాలేజి వరకు జరుగుతున్న తారు రోడ్డు నిర్మాణ పనులతో పాటు ఇతర పనులను ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి పరిశీలన జరిపారు. ప్రిన్సిపాల్ లక్ష్మీప్రమీలతో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చినఏసోబు, మాజీ చైర్మన్లు తురకా కిషోర్, బోయ రఘురామిరెడ్డి,ఎం.ఇ.ఓ వేముల నాగయ్య, పల్నాడు జిల్లా వ్యవసాయశాఖ సలహామండలి చైర్మన్ కుర్రి సాయి మార్కోండారెడ్డి, కేశం ఆదినారాయణ, ఎం శ్రీనివాసశర్మ, చవ్వా బాలస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు కవితోత్సవం వేదిక మార్పు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈ నెల 8న పల్నాడు జిల్లా కేంద్రం నరసరావు పేటలో నిర్వహించనున్న 'పల్నాడు కవితోత్సవం' వేదికను ప్రకాష్‌నగర్ లోని భువన చంద్ర టౌన్ హాల్ నుండి స్థానిక రామిరెడ్డి పేట లోని రాధా సుందర కళ్యాణ వేదిక ఏసీ ఫంక్షన్ హాల్లోకి మార్చారు. ఈ మేరకు కళా వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి గుండాల రాకేష్ గురువారం తెలిపారు. ఈ కవితోత్స వంలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన కవులు పాల్గొననున్నట్లు చెప్పారు. సాహితీ వేత్తలు, సాహిత్యాభిమానులు కవితోత్స వంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

డప్పులు మోగిస్తే బయటకు వస్తారా ? : ఎమ్మెల్యే శంకరరావు

ప్రజాశక్తి-అచ్చంపేట

తప్పులు చేసి జైలుకు వెళితే, డప్పులు మోగిస్తే బయటికి వస్తారా అంటూ టిడిపి నాయకులపై స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు విమర్శలు చేశారు. బుధవారం. 'ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే' అనే కార్యక్రమంపై అచ్చంపేట సాయి బాబా కళ్యాణ మండపంలో మండల స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు కేసు కోర్టుల పరిధిలో ఉందని.. టీడీపీ వాళ్లు ధర్నాలు, ప్లేట్లు మోగిస్తే నిజాలు అబద్ధాలు కావని అన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో ప్రజల కోసం ఒక్క సంక్షేమ పథకమైనా తెచ్చారా..? ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా?అని ప్రశ్నించారు. జగన్ పాలనలో జరిగిన మంచిని ప్రజలకు వివరించేందుకే ఈ నెల 11వ తేదీ నుంచి నెల రోజుల పాటు జెడ్పీటీసీలు, ఎం పీపీలు, ఎంపీటీసీలు, మండల పార్టీ ప్రెసిడెంట్లు, జేసీఎస్ మండల కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు గ్రామాల వారీగా ప్రతి ఇంటికి వెళతారని అన్నారు.నాలుగున్నరేళ్లలో 2.30 లక్షల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఎంతోమంది పేదలకు సొంతింటి కల తీర్చిన ఘనత సీఎం జగన్ దేనన్నారు. ప్రతిపక్షాల అబద్ధాలను, ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలు గమనిస్తున్నారన్నారు అనంతరం ఇటీవల మండలంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు మండలం 75 తాళ్లూరులో నాలుగున్నరేళ్లలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాయని ఎమ్మెల్యే శంకరరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ. సంక్షేమ పథకాల ద్వారా రూ.18.48 కోట్లు లబ్దిదారుల ఖాతాల్లో జమ అయ్యాయని, గ్రామంలో రూ.9.08 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. రూ.40 లక్షలతో గ్రామ సచివాలయం నిర్మించారు. రూ.21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం నిర్మించారు. రూ.2.52 కోట్లతో నాడు నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చామని, ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించేందుకు జలజీవన్ మిషన్ ద్వారా రూ. 50 లక్షల నిధులు మంజూరైనట్లు చెప్పారు త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు.

సచివాలయం, పాఠశాల అదనపు గదులు ప్రారంభం

75 తాళ్లూరులో పర్యటించిన ఎమ్మెల్యే నం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. అనంతరం నాడు-నేడు పథకం కింద మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.77 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు.

పిడుగుపాటుతో మృతి చెందిన కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

చిలకలూరిపేట మండలం కావూరు గ్రామం వద్ద మంగళవారం పిడుగుపాటుకు గురై మృతి చెందిన నరసరావుపేటలోని ఇస్లాంపేట వెంగళరెడ్డి నగర్ కాలనీ చెందిన యువకుడు అమీర్ (28), మండలంలోని రావిపాడుకి చెందిన ఎ.ఆరోగ్యం (50) ల మృత దేహాలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు రూ.10 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని వారికి భరోసా కల్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పిడుగుపాటుకు గురై మృతి చెందిన కుటుంబాల పరిస్థితి గురించి పల్నాడు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

'రాజకీయాలకు అతీతంగా సంక్షేమం'

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రాజకీయాలకతీతంగా, అర్హతే ప్రామాణికంగా , పారదర్శకంగా సంక్షేమ పథకాలను వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సత్తెనపల్లి మండలం అబ్బూరులో బుధవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ముద్రించిన సంక్షేమ పుస్తకాన్ని లబ్ధిదారులకు అందించారు. వాలంటీర్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వరరెడ్డి, మండల పార్టీ అధ ్యక్షులు రాయపాటి పురు షోత్తమరావు, సర్పంచ్ గొలదారి అన్నపూర్ణమ్మ, ఎంపీటీసీ మానుకొండ అలేఖ్య ఉన్నారు.

'పంచాయతి వ్యవస్థను నిర్వీర్యం చేసిన వైసిపి ప్రభుత్వం'

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

వైసిపి ప్రభుత్వం గ్రామ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని సత్తెనపల్లి లీగల్ సెల్ అధ్యక్షులు మద్దినేని వెంకట చలపతిరావు విమర్శించారు. సత్తెనపల్లి టిడిపి కార్యాలయంలో బుధవారం లీగల్ సెల్ అధ్యక్షులు చలపతిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులను వైసిపి ప్రభుత్వం దారిమళ్ళించటం వల్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడిందని అన్నారు. సర్పంచ్‌లు గ్రామాలను అభివృద్ధి చేయలేక, ప్రజలకు సమాధానం చెప్పలేక మనోవేదనతో వారు తమ పదవులకు రాజీనామా చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు,కార్యదర్శి తమ అసోసియేషన్ పదవులకు, వైసిపికి రాజీనామ చేయడమే ఇందుకు ఉదాహరణగా చెప్పారు. లీగల్ సెల్ .ప్రధాన కార్యదర్శి దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంటనే పంచాయి నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారిమల్లించటం పై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

ఇంటి వద్దే వైద్యం.. పేదలకు అరుదైన అవకాశం..

పిఎంజెఎవై కార్డులను అందిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని పాలపర్రు శ్రీ నరసింహ హైస్కూల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. పేదలకు ఇంటి వద్దే వైద్యం అందించే అరుదైన అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు. పిఎంజెఎవై కార్డులను అందించారు. ఇదిలా ఉండగా స్థానిక చెరువులో నీరు దుర్వాసన వస్తోందని, పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని స్థానికులు కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు, తహశీల్దార్ షేక్ మహబూబ్ సుభాని, ఎంపిడిఒ రాజగోపాల్, సర్పంచ్ ఎ.సునీత, వైస్ ఎంపిపి కె.సాంబశివరావు, వైస్‌సర్పంచ్ జె.సంజీవరావు, మండల వైద్యాధికారి విజయ రత్నకుమార్, పాఠశాల హెచ్‌ఎం ఎం శ్రీనివాసరావు, ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ ఖాసీంపీరా, సిడిపిఒ వి.సుజాత దేవి, ఎసిడిపిఒ విజయ నిర్మల పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

మండంలోని దొప్పలపూడిలో శిబిరాన్ని ఎమ్మెల్యే కిలారు వెంకటరోశయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి భవనం పద్మలీల అధ్యక్షతన సభ నిర్వహించారు. వివిధ రకాల స్టాళ్లను ఏర్పాటు చేయగా వాటిని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం పరీక్షలు చేయించుకున్న వారికి మందులు, కళ్లజోళ్లను పంపిణీ చేశారు. సర్పంచ్ కె.రమేష్, తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేథార్‌నాథ్, ఎంపిడిఒ శ్రీనివాసరావు, ఎఎంసి చైర్మన్ ఎ.వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ బి.రంగారావు, నాయకులు బి.వంశీరెడ్డి పాల్గొన్నారు.

నేడు అప్పాపురంలో శిబిరం

ప్రజాశక్తి - కాకుమాను

మండలంలోని అప్పాపురంలో గురువారం ఉదయం 10 గంటలకు ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహిస్తామని ఎంపిడిఒ తెలిపారు. ప్రత్యేక వైద్యనిపుణులు సేవలు అందిస్తారని, ప్రజలు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

ప్రజాశక్తి-గుంటూరు

కళ్లు పరీక్ష చేయించుకుంటున్న కమిషనర్

వార్డు సచివాలయాల వారీగా అనారోగ్య సమస్యలు ఉన్న ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్షని సద్వినియోగం చేసుకునేలా సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు అవగాహన కల్పించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. బుధవారం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని చౌడవరం వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను పరిశీలించారు. క్యాంపులో కమిషనర్ కళ్ల పరీక్ష చేయించుకోవడంతోపాటు శిబిరానికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. ఆరోగ్య సురక్ష ఎంతో గొప్ప అవకాశమని, ఎంతో ఖరీదైన వైద్యం, మందులు ఉచితంగా క్యాంప్‌లో ఆందిస్తారని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, సిహెచ్.శ్రీనివాస్, ఎంహెచ్ఒ డాక్టర్ భానుప్రకాష్, ఈఈ కొండారెడ్డి, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రత్న మన్మోహన్, కార్పొరేటర్ శ్యామల వెంకటరమణదేవి, మెడికల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని మంగళగిరిపాడులో శిబిరాన్ని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త కె.సురేష్‌కుమార్ ప్రారంభించారు. సుమారు 300 మంది వైద్యం చేయించుకున్నారు. మండల వైద్యాధికారి డాక్టర్ అనిరుద్, సర్పంచ్ షేక్ రబ్బాని, వైసిపి కన్వీనర్ టి.వంశీకృష్ణ పాల్గొన్నారు.

సిఎం చిత్రపటానికి ఆటో డ్రైవర్ల పాలాభిషేకం

ప్రజాశక్తి - కాకుమాను

ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకం కింద ఇటీవల నగదు జమ చేసిన నేపథ్యంలో మండల కేంద్రమైన కాకుమానులో సిఎం చిత్రపటానికి లబ్ధిదార్లు బుధవారం పాలాభిషేకం చేశారు. జెడ్‌పిటిసి ఎన్.గుల్జార్ బేగం మాట్లాడారు. ఎంపిపి ఆర్.శ్రీనివాస్, ఎన్.సుబ్బారావు, ఆటో డ్రైవర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు, రేపు కోర్టు విధుల బహిస్కరణ

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

న్యాయశాఖ ఇటీవల విడుదల చేసిన సర్క్యులర్‌కు వ్యతిరేకంగా గురు, శుక్రవారాల్లో కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు పొన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్.వర్ధన్, షేక్ బాజీ షాహిబ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు. నూతన సర్క్యులర్ ప్రకారం ప్రతి పిటిషన్‌కు రూ.20 కోర్టు స్టాంపులు వేయాల్సి ఉంటుందని, ఇది లాయర్లతోపాటు కక్షిదార్లకు ఆర్థిక భారమని పేర్కొన్నారు.

చిరు వ్యాపారులకు బండ్లు అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి

కృష్ణనగర్, డోలాస్ నగర్, ప్రకాష్ నగర్, గాంధీనగర్, శివ దుర్గాపురం, నులకపేట తదితర ప్రాంతాల్లో పలువురు చిరువ్యాపారులకు 5 టిఫిన్ బండ్లు, ఒక రిక్షా బండిని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సమకూర్చారు. వీటిని చిరు వ్యాపారులకు వైసిపి నాయకులు బుధవారం అందించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, పట్టణ జెసిఎస్ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్ రాజ్, నాయకులు జి.పెదగాలయ్య, సిహెచ్.దుర్గారావు, ఎస్‌కె సుభాని, పప్పీ పాల్గొన్నారు.

పెన్షనర్లకు డిఎ ఏరియర్స్ చెల్లించాలి

ప్రజాశకి-తెనాలి

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశం అసోసియేషన్ కార్యాలయంలో సహాధ్యక్షులు గరికపాటి సుబ్బారావు అధ్యక్షతన బుధవారం జరిగింది. రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లాల్సిన పెన్షనర్స్ సమస్యలపై తీర్మానం చేశారు. వాటిలో ప్రధానంగా ఈ నెలలో ప్రభుత్వం డిఎ ఎరియర్స్ చెల్లిస్తామని ప్రకటించిందని, అవి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ ఏడాది జూలై నాటికి గడువు ముగిసిన నేపథ్యంలో 12వ పిఆర్‌సి కమిటీ నివేదిక వెల్లడించేలా చర్యలు తీసుకోవాలని, ఈలోగా తెలంగాణ ప్రభుత్వ మాదిరిగా ఐఆర్ ప్రకటించే విధంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని తీర్మానించారు. మ్యాక్సీవిజన్ ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు అరుణ ప్రభ, రంగసాయి దంపతుల 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా సత్కరించారు. తొలుత ఇటీవల మృతి చెందిన అసోసియేషన్ సభ్యులకు నివాళు లర్పించారు. సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, జె.గరటయ్య, హజ్గర్ ఆలీ, సోమయ్య శాస్త్రి, సభ్యులు పాల్గొన్నారు.



సత్కారం పొందుతున్న అరుణ ప్రభ, రంగసాయి దంపతులు

అభివృద్ధిపై దృష్టి పెట్టండి

నిమ్మగడ్డ రమేష్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల సమయంలోనే రాజకీయాలపై దృష్టి సారించాలని మిగిలిన సమయంలో అభివద్ధి కోసం కషి చేయాలని విశ్రాంత ఐఎఎస్ అధికారి అధికారి, సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ జనరల్ సెక్రటరీ డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ అన్నారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో గుంటూరులోని జనచైతన్య వేదిక హాల్‌లో బుధవారం నిమ్మగడ్డ రమేష్ కుమార్‌తో ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమానికి వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించగా రమేష్ కుమార్ మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ వెనుకుందని, మనకంటే తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. అమరావతి రాజధానిని అభివృద్ధి చేసుకోలేక పోవడం వల్ల గుంటూరు జిల్లా ఎంతో వెనుకబడిందన్నారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ పౌర సమాజ సంస్థ ఆధ్వర్యంలో స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం, ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం, సామాజిక, ఆర్థిక అంశాలపై కృషి చేస్తుందని చెప్పారు. అనంతరం విశ్రాంత ఎఎస్‌పి కాళహస్తి సత్యనారాయణ, మానవత సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రత్యూష సుబ్బారావు, అవగాహన సెక్రటరీ కొండా శివరామిరెడ్డి, తెలుగు భాషోద్యమ నేత డాక్టర్ వి.సింగారావు, దీక్షిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు యడ్లవల్లి కష్ణ మాట్లాడారు.

రూ.1.11 కోట్లకు పానకం వేలం

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఎగువ సన్నిధిలో బుధవారం పానకం వేలం నిర్వహించారు. పి.నాగలక్ష్మి కోటి 11 లక్షల 999 రూపాయల 90 పైసలకు వేలాన్ని దక్కించుకున్నారు. గతేడాది కంటే ఎక్కువ ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎ.రామకోటిరెడ్డి తెలిపారు.

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

నూరు శాతం ఇంటింటి చెత్తసేకరణ చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

సచివాలయం వారీగా ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలని, పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులు, అధికారులపై కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. పొన్నూరు రోడ్డు గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ (జిటిఎస్), కోబాల్ట్‌పేట, లక్ష్మీపురం, వెంకటరమణ కాలనీ, ఎన్‌జిఒ కాలనీ, సంగడిగుంట, పట్నంబజార్ తదితర ప్రాంతాల్లో బుధవారం కమిషనర్ ఆకస్మికంగా పర్యటించారు. మధ్యాహ్నం ప్రాధాన్యత క్రమంలో గ్యాంగ్ వర్క్ జరగాలని, కార్మికులు, కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్లు హాజరు నివేదిక ప్రతిరోజూ ఇవ్వాలని ఎంహెచ్‌ఒను ఆదేశించారు. ఈ-ఆటోల ద్వారా సేకరించిన వ్యర్థాలను జిటిఎస్‌లకు తరలించేప్పుడు సమయపాలన ఉండాలని, జిటిఎస్ దగ్గర ఆటోల ట్రిప్పుల రిజిస్ట్రర్ నిర్వహించాలని చెప్పారు. జిటిఎస్ దగ్గర త్వరగా అన్‌లోడ్ అయ్యేలా అదనపు సిబ్బంది, కంపాక్టర్లను అందుబాటులో ఉంచాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి సచివాలయం పరిధిలో యాంటీ లార్వా నివారణకు పెరిడొమిస్టిక్ ప్రాంతాల్లో స్టాక్ సొల్యూషన్ స్ప్రే, కాల్వల్లో అవసరం మేరకు ఎబెట్ ద్రావణం, బిటిఐ లిక్విడ్, బిటిఐ పౌడర్, డైఫ్లూ బెంజిరాన్, మలేరియా లార్విసైడ్ ఆయిల్, రంపపు పొట్టు, ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. శివారు, నీరు నిల్వ ఉండే ఖాళీ స్థలాల్లో, బావుల్లో, చెరువుల్లో, కుంటల్లో గంబుషియా చేపలని వదలాలని చెప్పారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి - కాకుమాను

మధ్యాహ్న భోజనంలో మెనూను తప్పనిసరిగా పాటించాలని ఎంఇఒ కెఎఫ్ కెనడీ అన్నారు. మండల కేంద్రమైన కాకుమానులోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి ఉపాధ్యాయులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

కొనసాగుతున్న ధ్రువపత్రాల పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు

సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ విడుదల చేసిన ఐఇఆర్‌పి నోటిఫికేషన్ ప్రకారం ఉమ్మడి గుంటూరు జిల్లాలోని హెచ్ఐ/ విఐ, ఎంఆర్ కేటగిరి పోస్టులకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులకు బుధవారం స్థానిక ఉర్దూ బాలురు ఉన్నత పాఠశాలలో సర్టిఫికెట్ల పరిశీలన రెండో రోజూ కొనసాగింది. ఈ సర్టిఫికెట్లు వెరిఫికేషన్‌ని సమగ్ర శిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ విజయలక్ష్మి పరిశీలించారు. ఆన్‌లైన్‌లో మొత్తం 144 వచ్చాయని, అందులో 63 హెచ్ఐ/ విఐ కేటగిరీకి చెందినవి, 81 ఎం.ఆర్ కేటగిరీకి చెందినవని ఆమె తెలిపారు. ఇప్పటివరకు 99 మంది సర్టిఫికెట్లు పరిశీలనకు హాజరయ్యారని, మిగిలిన వారివి గురువారం పరిశీలిస్తామని చెప్పారు.

ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

పల్సర్ ఎన్150 బైక్ విడుదల

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని శ్రీసిద్ధి వినాయక బజాజ్ షోరూంలో బజాజ్ ఆటో లిమిటెడ్ వారు తయారు చేసిన పల్సన్ ఎన్.150 బైక్‌ను మార్కెట్లో లాంఛనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్.కె.కరీం హాజరై బైక్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బైక్‌ను కంపెనీ స్టైల్, పెర్ఫార్మెన్స్ బైక్‌గా డిజైన్ చేసిందన్నారు. జనరల్ మేనేజర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ పల్సన్ ఎన్.150 బైక్ రూ.1,17,798ల ఎక్స్‌షోరూం ధరతో, వైట్, రెడ్, బ్లాక్ కలర్‌తో, ఐదు గేర్లతో లభిస్తుందన్నారు. దసరా సందర్భంగా బుధవారం నుండి ఈనెల 31వ తేదీ వరకూ షోరూంలో ఆకర్షణీయమైన ఆఫర్లు ఉంటాయని చెప్పారు. పల్సర్‌లో 150 బైక్‌పై రూ.5 వేలు క్యాష్‌బ్యాక్, పల్సర్ 125 నియాన్ డిస్క్‌పై రూ.5 వేలు, పల్సర్ 125 కార్బన్ ఫైబర్ బైక్‌పై రూ.2 వేలు, సిటీ 110 ప్లాటినా, 100, 110 సిసి బైకులపై రూ.2 వేలు క్యాష్‌బ్యాక్ ఆఫర్లు ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో టీం లీడర్ యోగి, షోరూం ఇన్‌ఛార్జి బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

తప్పుడు ఫిర్యాదులు చేస్తే చర్యలు

రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో గుంటూరు జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 ఓటర్ల జాబితా రూపొందించడానికి సంబంధించిన అన్ని ప్రక్రియలు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం రాజకీయ పార్టీల ప్రతినిధుల భాగస్వామ్యంతో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా చేపడుతున్నామని గుంటూరు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి చెప్పారు. ఈ మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో బుధవారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.ఎస్.ఆర్ 2024కు సంబంధించి ఓటర్ల జాబితాలో ఓటు నమోదు, తొలగింపులు, మార్పులపై అందిన దరఖాస్తుల వివరాలను నియోజకవర్గ స్థాయిలోనూ, జిల్లా స్థాయిలోనూ ప్రతివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగే సమావేశంలో అందిస్తామన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఓటర్ల జాబితాపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఫిర్యాదులు అందిస్తున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాకు సంబంధించి ఓట్లు నమోదు, తొలగింపులపై అందించిన అభ్యంతరాలు విచారణలో తప్పు అని తేలితే ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఫిర్యాదులు అందించారని భావించి ఈసీఐ యాక్ట్ సెక్షన్ 31 ప్రకారం సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారన్నారు. ఈ విషయంపై రాజకీయ పార్టీల ప్రతినిధులు మండల స్థాయి నాయకులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఒ కె.చంద్రశేఖరరావు, బిఎస్‌పి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సిహెచ్.వాసు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.భాస్కరరావు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిళ్ళా సునీల్, టిడిపి ప్రచార కార్యదర్శి ఎన్.ఓంకార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లలితా, కె.స్వాతి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పెద్ది రోజ, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, తహశీల్దార్ సిద్దార్థ, కో-ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ కల్యాణి పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షను నిరంతరం పర్యవేక్షించాలి

ప్రజలకు ఇంటి ముంగిటకే మెరుగైన వైద్య సేవలను అందించేందుకు నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను వైద్య ఆరోగ్య శాఖాధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, తహశీల్దార్లు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరం నుండి అభివృద్ధి, సంక్షేమ కారక్రమాలపై మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సురక్ష వైద్య శిబిరం ముగిసే వరకు ప్రత్యేకాధికారులు మున్సిపల్ కమిషనర్లు గ్రామీణ ప్రాంతాల్లో ఎంపిడిఒలు, తహశీల్దార్లు అక్కడే వుండి బాధ్యతగా ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో నూరు శాతం జీఈఈఆర్ సాధించేందుకు అన్ని క్లస్టర్లలో డ్రాప్ ఔట్స్ లేకుండా ఐదు నుండి 18 ఏళ్లలోపు వారంతా విద్యా సంస్థల్లో చేరేలా ఎంఇఒలు, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, వాలంటీర్ల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. చైల్డ్‌ఇన్ఫో, ఎడ్యుకేషన్ సర్వే అనుసంధానంలో ఉత్పన్నమైన సాంకేతిక సమస్యల ద్వారా పెండింగ్‌లో వున్న విద్యార్థుల వివరాలకు సంబంధించి రిమార్కులు రాసి గురువారం నాటికి సర్వే పూర్తి చేయాలన్నారు.

లంచం తీసుకున్న ఇద్దరు సస్పెన్షన్

- ఉత్తర్వులు జారీచేసిన కమిషనర్ కీర్తి
- పారిశ్రామిక వేత్త తులసి ప్రభు నుంచి రూ.3 లక్షలు తీసుకున్న ఆర్ఐ, ఆర్ఒ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

పారిశ్రామిక వేత్త తులసి రామచంద్రప్రభు నుంచి రూ.3 లక్షలు లంచం తీసుకున్నారన్న ఆరోపణలపై కార్పొరేషన్ రెవెన్యూ విభాగ ఆర్వో రవికుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఉదయ రంగా కుమార్‌ను సస్పెండ్ చేస్తూ కమిషనర్ చేకూరి కీర్తి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆస్తి పేరు మార్పు కోసం దరఖాస్తు చేసుకున్న తులసి కృష్ణ చైతన్య ఫైల్ పెండింగ్లో పెట్టి పేరు మార్పు చేయకపోవడంపై కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా వివిధ దశల్లో విచారణ చేశారు. ఫిర్యాదులోని అంశాలను నిజమేనని ప్రాథమికంగా నిర్ధారణ కావడంతో వీరిని సస్పెండ్ చేసినట్టు కమిషనర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఖాళీ స్థల పన్ను విధించకుండా అధికారుల ఆదేశాలను దిక్కరించి, జిఎంసికి రెవిన్యూ నష్టానికి కారణమయ్యారని డిప్యూటీ కమిషనర్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నారు.

ప్రముఖ పారిశ్రామిక వేత్త తులసి రామచంద్ర ప్రభు ఆస్తికి సంబంధించి పేరు మార్పునకు తులసి కృష్ణచైతన్య దరఖాస్తు చేసుకున్నారు. ఈ వ్యవహారంలో రామచంద్ర ప్రభు నుంచి రూ.3 లక్షలు లంచం తీసుకున్నారనే ఫిర్యాదులపై రెవెన్యూ ఏటుకూరు ప్రాంత రెవెన్యూ అధికారి కె.రవికుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కె.ఉదయ్ రంగాకుమార్‌ల దాదాపు రెండు నెలలపాటు విచారణ చేశారు. చివరికి ఆరోపణలు నిర్ధారణ కావడంతో చర్యలు తీసుకున్నారు. ఖాళీస్థలానికి మూడేళ్లుగా పన్ను చెల్లించకుండా కార్పొరేషన్ ఆదాయానికి రెవెన్యూ అధికారులు దాదాపు రూ.9 లక్షలు నష్టం చేకూర్చినట్టు గుర్తించిన కమిషనర్ రెవెన్యూ అధికారి కె.రవికుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కె.ఉదయ్ రంగా కుమార్‌కు గతనెలలో షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారిచ్చిన వివరణపై సంతృప్తి చెందకపోవడంతో సస్పెండ్ చేశారు.

గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని ఏటూకూరులో తులసి రామచంద్ర ప్రభుకు 2710 గజాల ఖాళీ స్థలం ఉంది. ఈ స్థలంలో చిన్న ఇల్లు ఉంది. ఇందుకు సంబంధించిన ఆస్తిని తన కుమారుడు కృష్ణచైతన్య పేరుతో మొత్తం ఆస్తి విలువ రూ.5.42 కోట్లుగా నిర్ధారించి మొత్తం విలువలో 0.5 శాతం పన్ను చెల్లించాలని అధికారులు సూచించిన మేరకు 2021లో ఏటుకూరు సచివాలయంలో దరఖాస్తు చేసి రూ. 2.71 లక్షలు కార్పొరేషన్‌కు పన్ను చెల్లించారు. ఖాళీ స్థలాన్ని కూడా పన్ను చెల్లించకుండా తాము మ్యానేజ్ చేస్తామని నమ్మించి తన వద్ద రూ.3 లక్షలు లంచం తీసుకున్నట్టు ఉన్నతాధికారులకు రామచంద్ర ప్రభు ఫిర్యాదు చేశారు. 2710 గజాల స్థలంలో చిన్న ఇంటికి మాత్రం రూ.762 ఆస్తిపన్నుగా నిర్ధారించారు. రూ.3 లక్షలు లంచం తీసుకుని మొత్తం ఆస్తికి పేరు మార్చకుండా 2021లో గత కమిషనర్ చల్లా అనురాధ పేరుతో అప్పటి అదనపు కమిషనర్ నిరంజన్‌రెడ్డి ప్రొసీడింగ్స్ ఉత్తర్వులు ఇచ్చారు. అయితే ఆన్‌లైన్‌లో మార్పు చేయకపోవడం వల్ల రామచంద్ర ప్రభు కుమారుడు కృష్ణ చైతన్య బ్యాంకులో రుణం కోసం దరఖాస్తు చేయగా అసలు విషయం బయటపడింది.

ప్రకృతిని రక్షించుకుందాం ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా బుధవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో డాక్టర్ తూముచారి రాజేంద్రప్రసాద్ రచించిన 'ప్రకృతిని రక్షించుకుందాం' పుస్తకాన్ని వీసీ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించాలని, నానాటికీ పెరిగిపోతున్న అధిక ఉష్ణోగ్రతలు, సునామీలు, భూకంపాలు, తుపాన్లు అన్నీ ప్రకృతి విధ్వంసం వల్లేనని అన్నారు. ఇది ప్రపంచం ముందున్న సమస్యని చెప్పారు. ప్రకృతి పరిరక్షణకు రచయిత డాక్టర్ రాజేంద్రప్రసాద్ చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో గుంటూరు హిందూ కళాశాల తెలుగు ప్రొఫెసర్ ఎల్లాప్రగడ మల్లికార్జునరావు, ఇంగ్లీష్ ప్రొఫెసర్ డాక్టర్ బాలసౌరి, శ్రీనివాసరావు, జై లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

వైద్యం పొందిన చిన్నారులు, వారితల్లిదండ్రులతో సూపరింటెండెంట్, వైద్య బృందం

వంకర కాళ్లకు ఆపరేషన్ లేకుండానే చికిత్స

- పలువురు చిన్నారులకు విజయవంతంగా వైద్యం
- జిజిహెచ్ ఎముకలు-కీళ్ల విభాగం ఘనత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్) ఎముకలు, కీళ్ళ విభాగం మూడో యూనిట్ వైద్యులు ఆపరేషన్ అవసరం లేకుండానే వంకర కాళ్లను సరిచేశారు. కాళ్లు మెలితిరిగి పోయి ఇబ్బందులు పడుతున్న పలువురు చిన్నారులకు విజయవంతంగా చికిత్స చేశారు. దీనిపై ఆ విభాగాధిపతి డాక్టర్ ఎ.శ్రీనివాస్, వైద్య బృందాన్ని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ అభినందించారు. ఈ మేరకు వివరాలను బుధవారం వెల్లడించారు. పుట్టగానే కాలు వంకరతో వచ్చిన చిన్నారులకు ఆపరేషన్ లేకుండా వైద్యం చేసి కాళ్ళను సరి చేస్తారని చెప్పారు. ప్రతి బుధవారం ఓపీకి వచ్చిన వారికి కోత, కుట్లు లేకుండా కాళ్లను సరి చేస్తారన్నారు. ముందుగా క్యూర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ గ్రామాల్లో కాళ్లు వంకరగా ఉన్న పిల్లలను గమనించి వారిని ప్రభుత్వ ఆసుపత్రి ఎముకలు-కీళ్ల విభాగం మూడో యూనిట్ తీసుకుని వస్తారని, ఆ చిన్నారులకు ఆపరేషన్ లేకుండా నాలుగేళ్ల పాటు వైద్య సేవలు అందిస్తారని వివరించారు. వారికి అవసరమైన బూట్లను కూడా అందిస్తారని, వాటి ఖరీదు దాదాపు నాలుగేళ్లలో రూ.లక్ష వరకూ అవుతుందని చెప్పారు. డాక్టర్ అద్దేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆపరేషన్ లేకుండా చేసే చికిత్సను పోన్‌సెట్టా టెక్నిక్ ద్వారా చేస్తామని తెలిపారు. పుట్టగానే చిన్నారులకు కాళ్లు వంకరగా ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే ఆసుపత్రికి తీసుకుని రావాలన్నారు.